RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 164 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం,డిసెంబర్,20,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 164 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday,December,20,2025 | PAGES : 8 RS : 4 /- |




### సీఎం రేవంత్ పిలుపు మేరకే మావోలు

## లొంగిపోయారు: డీజీపీ

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో భారీగా మావోయిస్టులు పోలీసుల ఎ దుట లొంగిపోయారు. దాదాపు 41 మంది మావోయిస్టులు శుక్రవారం డీజీపీ శివధర్ రెడ్డి ముందు సరెండర్ అయ్యారు. మావోయిస్టులు లొంగిపోవడంపై డీజీపీ మీడియాతో మాట్లాడుతూ... 24 ఆయుధాలతో 41 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలిపారు. ఏకే-47లు 3, ఎల్ఎమ్‌జీ 1, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు 5,ఇన్సాస్ రైఫిళ్ళు 7, బీజీఎల్ గన్ 1,303 రైఫిళ్ళు 4, సింగిల్ షాట్ రైఫిల్1,ఎయిర్ గన్స్ 2 మొత్తం 24 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లొంగిపోయిన 41 మందిలో ఇద్దరు తెలంగాణ వారు కాగా.. 39మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు ఉన్నారన్నారు. అలాగే కనికారుపు ప్రభంజన్‌పార్టీ సభ్యుడు, పీడీఎస్ సభ్యుడు, రెండో రీజినల్ కమాండ్ ఆఫ్ తెలం గాణకు చెందిన 5 మంది, కొత్తగూడెం, అల్లూరు సీతరామరాజు డీవీసీ స్టేట్ కమిటీ క్యాడర్‌కు చెందిన నలుగురు సరెండర్ అయినట్లు చెప్పారు.

### పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అంశంలో

# అంబేద్కర్‌ది కీలకపాత్ర: ముర్ము



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషన్ చైర్మన్లకు స్పష్టం చేశారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత్ భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ స దస్సులో చర్చించనున్నారు. ఈ సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలు వురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, యూపీ ఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీ ఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## ముగిసిన ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ..



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ ముగిసింది.. నిన్నటితో మాజీ ఎస్ఐబి చీఫ్ ప్రభాకర్ రావు విచారణ పూర్తయింది. వారం రోజుల పాటు ప్రభాకర్ రావును సిట్ విచారించింది. విచారణలో ఆయన నోరు విప్పలేదు. కీలక సమాచారం ఏదీ ఇవ్వలేదని సిట్ తెలిసింది. నిబంధనల ప్రకారమే పనిచేశానని చెప్పినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ అధికారుల ఆదేశాలతోనే చేశానని తెలిపారు. రాజకీయ నేతలు, బిజినెస్ మెన్, జర్నలిస్టుల ఫోన్ల ట్యాపింగ్‌పై స్పష్టత ఇవ్వలేదు. రివ్యూ కమిటీ అనుమతితోనే ట్యాపింగ్ జరిగిందని సమాధానమిచ్చారు.. . హార్డ్‌డిస్కులు ధ్వంసం నిబంధనల ప్రకారమేనని చేశానన్నారు. ఈమెయిల్, క్లౌడ్ డేటాలో వ్యక్తిగత సమాచారం మాత్రమే డిలీట్ అయిందని తెలిపారు.. ట్యాపింగ్ డివైజ్‌లు అమెరికాలోనే మరిచి పోయినట్లు వెల్లడించారు. అసలు సూత్రధారులపై సమాచారం ఇవ్వలేదు. విచారణకు సంబంధించి పూర్తి వివరాలపై నివేదికను సిట్ సుప్రీంకోర్టుకు ఇవ్వనుంది. ప్రభాకర్ రావుకు ఇచ్చిన మధ్యంతర రక్షణ తొలగింపుపై సిట్ ఆలోచన చేస్తోంది. మధ్యంతర రక్షణ తొలగితే ప్రభాకర్ రావు అరెస్ట్ చేసే ఆలోచనలో సిట్ ఉంది.


## టీ పార్టీలో మోడీ - ప్రియాంకాగాంధీ భేటీ



**న్యూఢిల్లీ,డిసెంబర్,19:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. డిసెంబర్ 1న ప్రారంభమైన సమావేశాలు డిసెంబర్ 19తో ముగిశాయి. 19 రోజుల పాటు జరిగిన సమావేశాలు ఆందోళనలు.. నిరసనలతోనే ముగిశాయి. ఇక చివరిలో 'జీ-రామ్-జీ' బిల్లు తీవ్ర దుమారం రేపింది. బిల్లుకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులంతా ఆందోళన చేపట్టారు. మొత్తానికి నిరసనల మధ్యే బిల్లు ఆమోదం పొందింది. ఇదిలా ఉంటేశుక్రవారం పార్లమెంట్ సమావే శాలు ముగిశాయి. అయితే సమావేశాల ముగింపులో సంప్రదాయం ప్రకారం ప్రధాని 'టీ' పార్టీ ఏర్పాటు చేస్తుంటారు. దీంతో సభ్యులందరికీ ప్రధాని మోడీ టీ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్ర నేత, వయనాడ్ ఎంపీ ప్రియాంగాగాంధీ, సుప్రియా సూలే, తదితర అధికార, ప్రతిపక్ష సభ్యులంతా పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి.ఈ సమా వేశం సందర్భంగా ఆయా అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే గురువారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీనిప్రియాంకాగాంధీ కలిశారు. వయనాడ్ రహదారులపై చర్చించారు. ఇదిలా ఉంటే పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు 'ఢిల్లీ కాలుష్యం'పై చర్చకు డిమాండ్ చేస్తామని విపక్ష పార్టీలు అన్నాయి. తీరా చూస్తే.. అలాంటి ఊసే లేకుండా సమావేశాలు ముగిసిపోవడం చర్చనీయాంశం అవుతోంది. మోడీటీ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్ర నేత, వయనాడ్ ఎంపీ ప్రియాంగాగాంధీ, సుప్రియా సూలే, తదితర అధికార, ప్రతిపక్ష సభ్యులంతా పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన శుక్రవరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. పలు బిల్లులు మాత్రం కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

### అఫ్ఘానిస్థాన్‌ను వణికించిన

## భూకంపం..



**న్యూఢిల్లీ,డిసెంబర్,19:** అఫ్ఘానిస్థాన్)లో భూకంపం సంభవించింది. శుక్రవారం ఉదయం భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.1గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోల జీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం ఉన్నట్లు తెలిపింది. అయితే, భూకంపం తీవ్రత స్వల్ప స్థాయి లోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. ఈ ప్రకంపనల తో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.మరోవైపు ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లోనూ భూమి కంపించింది. ఉఖ్రుల్‌లో ఇవాళ తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 2.9గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూమికి సుమారు 35 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు పేర్కొంది.

### జీ రామ్ జీ బిల్లు ఆమోదంపై..

# రాత్రంతా ప్రతిపక్షాల నిరసన




**న్యూఢిల్లీ,డిసెంబర్,19:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని వీజీ-జీ రామ్ జీగా మార్పు చేసిన బిల్లును పార్లమెంటు ఆమోదించడంపై ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. ఎంపీలు గురువారం రాత్రంతా పార్లమెంటు ఆవరణలో ధర్నా చేశారు. 12 గంటలపాటు నిరసన కొనసాగించారు. వికసిత్ భారత్ గ్యారెంటీ రోజ్‌గార్, అజీవిక మిషన్ (గ్రామీణ్) (వీజీ-జీ రామ్ జీ) బిల్లును ప్రతిపక్షాల నిరసనల మధ్య గురువారం పార్లమెంటు ఆమోదించింది. రాజ్యసభలో అర్ధరాత్రి తర్వాత దీనికి ఆమోదం తెలిపారు. కాగా, ప్రస్తుత ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ప్రతిపక్ష ఎంపీలు గురువారం రాత్రంతా పార్లమెంటు ఆవరణలో 12 గంటల పాటు ధర్నా చేశారు. కొత్త బిల్లు రైతులు, గ్రామీణ పేదల వ్యతిరేకమని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై దేశ వ్యాప్తంగా నిరసనలు చేపడతామని తెలిపారు.

### వైద్య విద్యార్థిని చదువుకు అండగా

## మాజీ మంత్రి హరీశ్ రావు



**సిద్దిపేట,తెలంగాణ దిశ :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మరోసారి తన మానవతా ఔదార్యాన్ని చాటిచెప్పారు. వైద్య విద్యార్థిని ఫిజీ సీటు ఫీజు కోసం సొంత ఇంటిని బ్యాంక్ లో తనఖా పెట్టి రూ.20 లక్షల ఎడ్యుకేషన్ లోన్ మంజూరు చేయించారు. వివరాల్లోకి వెళ్లితే.. సిద్దిపేటకు చెందిన కొంక రామచంద్రం టైలరింగ్ వృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన పెద్ద కుమార్తె మమత విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఉచితంగా ఎంబీబీఎస్ సీటు సాధించి చదువు పూర్తి చేసింది. పీజీ ఎంట్రన్స్ పరీక్ష రాయగా మహబూబ్‌నగర్ లోని ఎస్ వీఎస్ మెడికల్ కళాశాలలో ఆప్తమాలజీ విభాగంలో పీజీ సీటు వచ్చింది. ప్రభుత్వ కన్వీనర్ కోటాలోనే సీటు వచ్చినప్పటికీ మూడేళ్ల పాటు ప్రతి సంవత్సరం రూ. 7.50 లక్షల చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించాలి. ఈనెల 18వ తేదీ చివరి గడువు ఉంది. ఆర్థిక స్తోమత లేని రామచంద్రం అంత డబ్బు చెల్లించలేక మనోవేదనకు గురయ్యాడు. బ్యాంకులో ఎడ్యుకేషన్ లోన్ కోసం ప్రయత్నించగా ఏమైనా ఆస్తులు మార్టిగేజ్ చేస్తేనే లోన్ ఇస్తామని బ్యాంకు అధికారులు సమాధానం ఇచ్చారు. తనకు ఎలాంటి స్థిరాస్తులు లేవని చెప్పడంతో ఆ దారి కూడా మూసుకుపోయింది.

# రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ



## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం..

### - మారుతున్న కాలానికి అనుగుణంగా పనితీరు మారాలి

### - జిల్లా ప్రజా సంబంధాల అధికారుల వర్క్‌షాపులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ) :** ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు ఏ మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచారో, ఆ మార్పును కేవలం రెండేళ్లలోనే ప్రజల కళ్ల ముందే నిలబెట్టామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహిం చిన పునశ్చరణ తరగతులకు మంత్రి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేం అధికారం చేపట్టినప్పుడు తెలంగాణ అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ సంక్షోభం నుంచి బయటపడి, అభివృద్ధి, సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి ప్రతి రంగంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయని అన్నారు. అయితే, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదని అన్నారు. ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సం బంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం



కావాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత మీడియా మార్పులకు అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియా సమన్వయం తో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేగంగా వి స్తరిస్తున్న సోషల్ మీడియాను ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి శక్తివంతమైన సాధనంగా వినియోగించాలని అన్నారు.

క్షేత్రస్థాయికి వెళ్లి విజయవంతంగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటిని ప్రజలకు చేరేలా సృజనాత్మక ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన డీపీఆర్‌వోల నియమించాలని, ఇతర విభాగాలలో ఉన్నవారి డిప్యూటేష న్‌లను రద్దు చేయాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించా లని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఐ&పీఆర్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి,ఐడిసీ ఛైర్మన్ మువ్వ విజయబాబు, ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీఎం సీపీఆర్ ఓ జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయాలలో అవసర సేవలు

## జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :ఏదైనా విపత్తు సమయంలో ప్రజలకు అవసరమైన సేవలందించేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సంబంధిత అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ(ఎన్ డిఎంఏ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్



నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా (లోకల్ బాడీస్) అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి (రెవెన్యూ), డిఆర్ఓ హరిప్రియ, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మను చౌదరి వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు నిర్వహణ సమయంలో జిల్లాలోని ఎస్ డిఆర్ఎఫ్ తో పాటు పోలీస్ బృందాలు అప్రమత్తంగా ఉంటున్నాయన్నారు. మిగిలిన లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ అవసరమైన సహాయక చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎఫ్ఓ వెంకన్న, ఉప్పల్ ఎమ్మార్వో ఫూల్ సింగ్ చౌహాన్, డిఎంహెచ్ ఓ డాక్టర్ సి. ఉమాగౌరి, ఉప్పల్ ఆర్టిఏఓవి ఉమా, వినయ్ కుమార్ జిఎండిఐసి అండ్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎం. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**కాప్రా, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ పరిధిలోనీ మారుతి ఎన్ క్లేవ్ లో గురువారం గజ్బిన్కార్ తిరుపతి లాల్ ఆధ్వర్యంలో సుశీల్ కుమార్ గంట స్వామి అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పల్లకీ సేవ అయ్యప్ప భక్తులను, స్థానికలను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రేగిళ్ల సతీష్ రెడ్డి, మల్లేష్, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, సోమేశ్ నాయుడు, శ్రీను, బాలరాజ్ గౌడ్, విజయ్ గౌడ్, నాయకులు గున్నాల లక్ష్మణ్ గౌడ్, ఒగ్గు చంద్రశేఖర్, దయానంద్ గౌడ్, నరేష్, సంపత్, కార్పొరేటర్స్ లక్ష్మి కృష్ణగౌడ్, మనోధర్ రెడ్డి, రవికుమార్, నర్సింగ్ రావు, శైలేందర్, అశోక్, భరత్, సంజు, శ్రీనివాస్, లల్లు, ధరంపాల్, కాళిదాస్, వేణు, సుందర్, రాంజి తదితరులు పాల్గొన్నారు

## నాగారంలో నేడు విద్యుత్తు అంతరాయం కలిగే ప్రాంతాలు ఇవే

**నాగారం, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :నాగారంలోని రాంపల్లి చౌరస్తా నుంచి రాంపల్లి వరకు 11 కెవి ఫీడర్ల రోడ్డు విస్తరణ పనుల కారణంగా శనివారం 11 కెవి సాయిబాబా టెంపుల్ ఫీడర్ 33/11 కెవి నాగారం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని నాగారం విద్యుత్ ఏఈ కె. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కారణంగా సాయిబాబా కాలనీ, తూర్పు గాంధీ నగర్, ప్రశాంత్ నగర్, సాయి ధరణి కాలనీ, రాజ్ సుఖ్ నగర్, సాయి మహిమ కాలనీ, నేతాజీ నగర్, హనుమకొండ కాలనీ, తూర్పు హనుమాన్ నగర్, అన్నపూర్ణ కాలనీ మరియు గౌరీ ఎన్‌క్లేవ్ లలో విద్యుత్ సరఫరాల అంతరాయం కలుగుతుందని తెలిపారు. అదేవిధంగా నాగారం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి సత్యనారాయణ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ఈ కారణంగా సాయి శ్రీజ ఎన్‌క్లేవ్, మాదిరెడ్డి మల్లా రెడ్డి కాలనీ, తూర్పు గాంధీ నగర్, పశ్చిమ గాంధీ




నగర్, రవీంద్ర నగర్, గోపి కృష్ణ కాలనీ, సాయి సంజీవ నగర్, సాయి దుర్గా నగర్, అరవింద్ నగర్, మణి ఎన్‌క్లేవ్, ఎస్ఎల్ఎన్ కాలనీ, తివారి ఎన్‌క్లేవ్, జిఎస్ఆర్ గార్డెన్, హనుమాన్ నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాదం..



**కాప్రా, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ) :**వాసవి మిత్ర మండలి మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహించే అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా దేవాలయంలో ఘనంగా జరిగింది. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద వృద్ధులకు అందజేసే పెన్షన్లను ఈ నెల నలుగురికి అంద జేశారు. కుషాయిగూడకు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ, కొండూరి విజయ, తోడుపునూరి ఉ



మారాణి, పడకంటి కమలమ్మలకు వెయ్యి చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్త, కార్య నిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్త, ఉపాధ్యక్షులు నంగునూరి అశోక్ గుప్త, చెన్న చక్రపాణి గుప్త, తాటి శ్రీనివాస్ గుప్త, వైవియూ నాగేశ్వరరావు గుప్త, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్త, అమర కృష్ణ గుప్త, బల్లి శ్రీధర్ గుప్త, కార్యవర్గ సభ్యులు ఉప్పల ఆంజనేయులు గుప్త, మిర్యాల అరుణ్‌కుమార్ గుప్త తో పాటు అనేక మంది సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 29, (తెలంగాణ దిశ)** :ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోనిజై జవాన్ కాలనీలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ఆవిష్కరించారు. కాలనీ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్, సీనియర్ పాత్రికేయులు జ్యోతిర్మయి చారిల ఆహ్వానం మేరకు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం 2026 లో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



పాకాల రాజన్న, ఓబీసీ రాష్ట్ర కన్వీనర్ మేదరి రామలింగం, డివిజన్ సీనియర్ నాయకులు సింగం కిరణ్, ప్రభాకర్, భద్రగామ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అంబీర్ చెరువును సందర్శించిన హైడ్రా, నిజాంపేట్ డిసి

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :నిజాంపేట సర్కిల్ అంబీర్ చెరువును శుక్రవారం సాయంత్రం నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబెర్ అలీ, హైడ్రా బృందం సంయుక్తంగా సందర్శించి స్థానిక పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు. గత కొద్ది రోజులుగా అంబీర్ చెరువు కలుషితమవుతుందని, స్థానిక స్మశాన వాటికలో వ్యర్థాలను తీసుకొచ్చి డంపు చేస్తున్నారని ఫర్ ఏ బెటర్ సొసైటీ సభ్యులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు, నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో అంబీర్ చెరువు సమస్యలపై నిజాంపేట్ డిసి, హైడ్రా బృందం శుక్రవారం చెరువును సందర్శించారు. పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అంబీర్ చెరువు కలుషితం కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం అంబీర్ చెరువు వద్ద హైడ్రాకు సంబంధించిన సిబ్బందిని 24/7 కాపలా ఉ ండేటట్టు హైడ్రా అధికారులు సమ్మతించి తగిన బందోబస్తును ఏర్పాటు



చేశారు. దీంతో ఫర్ ఎ బెటర్ సొసైటీ అధ్యక్షుడు ఉప్పు జస్వంత్ హైడ్రా అధికారులకు, నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు.

# సంపాదకీయం

## 'పాశ్చాత్య నాగరికత'

'పాశ్చాత్య నాగరికత'ను సంరక్షించుకోడానికి యూరోపియన్ దేశాలన్నీ తమ తమ దేశాల్లోకి బైటనుంచి వచ్చే వలసలను పరిమితం చేయాలని అమెరికా పిలుపునిచ్చిందన్నదే ఆ కథనం సారాంశం. ఈ 'పాశ్చాత్య నాగరికత' అనేది చాలా విలువైనదని అనుకోవడం గాని,దానిని ఎలాగైనా కాపాడాలని అనుకోవడం గాని మూడవ ప్రపంచ దేశాలలోని చాలామందికి హాస్యాస్పదంగా అనిపిస్తుంది. పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాలు గత కొన్ని శతాబ్దాలుగా తక్కిన ప్రపంచం లోని దేశాల ప్రజలమీద సాగించిన దురాగతాలు, అత్యాచారాలు తలుచుకుంటేనే మన రోమాలు నిక్కబొడుచుకుంటాయి. సామ్రాజ్యవాద దేశాల 'నాగరికత' అటువంటి వికృతమైనది. అసలు వారి ప్రవర్తన వికృత రూపాన్ని కప్పిపుచ్చడానికి 'నాగరికత' అన్న పదంతో దానికి ముసుగు వేయడమే సహించరానిది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అనుసరించిన విధానాల వలన తలెత్తిన కరువుల ఫలితంగా భారతదేశంలో కోట్లాదిమంది ప్రాణాలను కోల్పోయారు. నిస్సహాయులైన భారత రైతాంగం నుండి ఆదాయాన్ని పిండుకోడానికి దురాశాపూరితంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వ్యవహరించిన పర్యవసానమే ఈ కరువులు. కాంగో ప్రజలమీద బెల్జియం రాజు లియోపాల్డ్ మాటలతో చెప్పడానికి అలవికాని క్రూరత్వాన్ని ప్రదర్శించాడు. నమీబియాలో జర్మనీ నిర్వహించిన నిర్బంధ శిబిరాల్లో ఏకంగా కొన్ని తెగలకు తెగలే కనుమరుగైనాయి. పాశ్చాత్య నాగరికత గురించి ఏమనుకుంటున్నారని గాంధీజీని ఒక విలేకరి అడిగితే చాలా వ్యంగ్యంగా అటువంటి 'నాగరికత' వారికి ఉండి వుంటే బాగుండేది అని ఆయన జవాబిచ్చారట. అయితే ఈ క్రూరత్వాన్ని అంతటినీ పక్కన బెట్టి కాస్సేపు పశ్చిమ దేశాలు భౌతిక సంపద విషయంలో సాధించిన పురోగతి పైనే దృష్టి సారిద్దాం. పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాలు మూడవ ప్రపంచ దేశాలను దోపిడీ చేసే విధానాలను అనుస రించడం ద్వారానే తమ పాదార్థిక అభివృద్ధిని సాధించగలిగాయి. దాని వలన ఏర్పడిన ఫలితాల ప్రభావం నుండి తప్పించుకుని ఎలాగైనా బైట పడాలని ఇప్పటికీ ఆ మూడవ ప్రపంచ దేశాల ప్రజానీకం నానా తిప్పలూ పడుతున్నారు. పశ్చిమ దేశాలు తమ స్వతంత్రమైన ప్రత్యేక శక్తి సామర్థ్యాల ద్వారా సాధించిన అభివృద్ధి అంటూ వేరే ఏదీ లేదు. మూడవ ప్రపంచ దేశాలను సర్వనాశనం చేయడం ద్వారా మాత్రమే పాశ్చాత్య దేశాల అభివృద్ధి అనేది సాధ్యపడింది. ఇప్పుడు ఆ మూడవ ప్రపంచ దేశాల నుండే ప్రజలు వలసదారుల రూపంలో ఎక్కడికైనా పోయి తలదాచుకోడానికి నానా అగచాట్లూ పడుతున్నారు. మూడవ ప్రపంచ దేశాలు తమ తమ దేశాల్లో అభివృద్ధి మార్గాన ముందుకు సాగి తద్వారా ఈ వలసలను నియంత్రించడానికి చేస్తున్న ప్రయత్నాలను సైతం దెబ్బ తీయడానికి సామ్రాజ్యవాద దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందుకోసం అవసరమైతే సైనికపరంగా కూడా జోక్యం చేసుకోడా నికి తయారౌతున్నాయి. నేను చేస్తున్న ఈ వాదనను అతిశయో క్తులుగా పరిగణించి కొందరు కొట్టివేయవచ్చు. అటువంటివారు చేస్తున్న వాదనలు ఇలా ఉన్నాయి: 'పాశ్చాత్య దేశాల్లో గణనీయమై న సాంకేతిక మార్పులు ప్రవేశపెట్టబడ్డాయి. వాటి ద్వారా చాలా అద్భుతంగా శ్రామిక ఉత్పాదకత పెరిగింది. తద్వారా పశ్చిమ దేశాల్లో నిజవేతనాలు, నిజ ఆదాయాలు బాగా పెరిగాయి. సామ్రాజ్యవాద దేశాల్లో ఉన్నది, మూడవ ప్రపంచ దేశాల్లో కనిపించనిది ఈ కొత్త కొత్త పరిశోధనలే. ఆ సాంకేతిక పురోగతిఅన్నదే పశ్చిమ దేశాలను మూడవ ప్రపంచ దేశాల కంటే భిన్నంగా నిలబెట్టింది. వాటి ఆర్థిక గమన దిశలో పూర్తి తేడా అన్నది దానివల్లే తలెత్తింది. దాని వల్లే ఆమూడవ ప్రపంచ దేశాల నుండి వలసదారులు వేరే వేరే ప్రాంతాలకు వలసలు పోతున్నారు.'అయితే ఇక్కడ నూతన పరిశోధనల విషయంలో రెండు అంశాలను చెప్పాలి. ఏదైనా ఒక కొత్త సరుకుకు సంబంధించిన పరిశోధనను ఉత్పత్తి రంగంలో ఉపయోగించాలంటే అటువంటి సరుకుకు సంబంధించిన మార్కెట్ విస్తరించే పరిస్థితి ఉండాలి. అందువల్లే ఆర్థిక మాంద్యంలో చిక్కుకున్నప్పుడు కొత్త పరిశోధనలను ఉత్పత్తి రంగంలో ప్రవేశపెట్టరు. రెండవది: కొత్త ఆవిష్కరణలు వాటంతట అవే నిజవేతనాలను పెంచడానికి దోహదం చేయలేవు. అప్పటికి లేబర్ మార్కెట్‌లో కార్మికులు తగినంత సంఖ్యలో లభ్యం కానిపరిస్థితులు ఉన్నప్పుడే కొత్త ఆవిష్కరణలు నిజవేతనాల పెంపుకు తోడ్పడగలవు. మూడవ ప్రపంచ దేశాల మార్కెట్లను సామ్రాజ్యవాదులు చేజిక్కించు కున్న కారణంగా చరిత్రలో దీర్ఘకాలం పాటుపాశ్చాత్య దేశాల ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తుంద న్న అంచనాలు కొనసాగాయి. బ్రిటన్‌లో మొదలైన పారిశ్రామిక విప్లవం పారిశ్రామిక పెట్టుబడిదారీ యుగానికి నాంది పలికింది. అక్కడ యంత్రాల ద్వారా తయారైన సరుకులకు మార్కెట్‌ను కల్పించడం మూడవ ప్రపంచ దేశాల చేతివృత్తుల మార్కెట్‌ను దెబ్బ తీయడం ద్వారా మాత్రమే సాధ్యపడింది. పశ్చిమ దేశాలలో వచ్చిన కొత్త ఆవిష్కరణలకు రెండో పార్శ్వంలో మూడవ ప్రపంచ దేశాల స్థానిక మార్కెట్ల వినాశనం కనిపిస్తుంది. దానితోబాటు పెద్ద ఎత్తున అక్కడ రిజర్వు శ్రామికులు (ఉపాధి కోల్పోయినవారు) తయారయ్యారు. సాంకేతిక పురోగతి కారణంగా నూతన ఆవిష్కర ణలు ప్రవేశపెట్టిన దేశాల్లో సైతం రిజర్వు శ్రామికులు తయార య్యారు. అయితే,పశ్చిమ యూరప్ నుండి పెద్ద సంఖ్యలో శ్రామి కులు కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా తదితర సమశీతోష్ణ మండల దేశాలకు వలసలు పోయారు. ఇలా వలసలు పోయినవారు ఆకొత్త ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానిక తెగల ప్రజలను పెద్దఎత్తున ఊచకోత కోశారు. వారిని అక్కడి నుండి వెళ్ళగొట్టారు. వారి భూములను ఆక్రమించుకుని అక్కడసాగు చేయడం ప్రారంభించారు. ఈభారీవలసల కారణంగా, ఏ దేశాల్లోనైతే కొత్త ఆవిష్కరణలు ఉత్పత్తిలో ప్రవేశపెట్టారో అక్కడ లేబర్ మార్కెట్‌లో కొంతవరకు కొరత కనిపించింది. అందువలన ఒకమేరకు నిజవేతనాల్లో పెరుగుదల వచ్చింది. కొత్త ఆవిష్కరణలు ఆ ప్రత్యేక పరిస్థితుల్లో ఉత్పాదకత పెరగడానికి, అదే సమయంలో నిజవేతనాలు పెరగడానికి దారి తీశాయి. కాని మూడవ ప్రపంచ దేశాల్లో పెరిగిన రిజర్వు శ్రామికులు యూరప్ కార్మికుల మాదిరిగా ఆ సమశీతోష్ణ మండల దేశాలకు వలసలు పోవడం సాధ్యపడలేదు.వాళ్ళు ప్రధానంగా ఉష్ణ మండల ప్రదేశాలకు మాత్రమే పరిమితం అయ్యారు. అక్కడ వేతనాల స్థాయి చాలా తక్కువగా ఉంటుంది.పైగా వలసలపై చాలా ఆంక్షలు కూడాఉంటాయి. నేటికీ అదే పరిస్థితి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పశ్చిమ యూరప్ దేశాల నుండి ఆ దేశాలకు పెట్టుబడిదారులు గనుక తరలివెళ్ళి అక్కడి తక్కువ వేతనాల స్థాయిని ఉపయోగించుకుని తమ వద్దనున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడి ప్రపంచ మార్కెట్‌కు సరుకులను అందించివుంటే అప్పుడు పశ్చిమ దేశాలకు, మూడవ ప్రపంచ దేశాలకు మధ్య వేతనాల్లోని వ్యత్యాసాలు అంతరించి వుండేవి. కాని సమశీతోష్ణ మండల దేశాల నుండి పెట్టుబడి ఉష్ణమండల దేశాలకు ఆ విధంగా తరలిరాలేదు. కేవలం పరిశ్రమలకు కావలసిన ముడిసరుకుల ఉత్పత్తి రంగాలకు మాత్రమే వచ్చింది.

# కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిష్టిబొమ్మ దహనం






**చర్లపల్లి, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :జీహెచ్‌ఎంసీ 16వ డివిజన్ విషయంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి వైఖరిని నిరసిస్తూ ఆమె దిష్టిబొమ్మ ను శుక్రవారం చక్రిపురం సంక్షేమ సంఘం ప్రతినిధులు దహనం చేశారు. చక్రిపురం తెలంగాణ తల్లి విగ్రహం సాక్షిగా వెల్లువెత్తుతున్న చక్రిపురం కాలనీ, పరిసర కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధుల నిరసన వ్యక్తం చేశారు. చక్రిపురంతో పాటు చుట్టు పక్కల కాలనీలు టీచర్స్ కాలనీ, సీతారామ్ కాలనీ, మారుతి కాలనీ, లక్ష్మీ ప్రైడ్, గాంధీనగర్, గణేష్ నగర్, సోనియా గాంధీ 1-2-3 కాలనీల వాసులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చక్రిపురం కాలనీ అధ్యక్షులు గడ్డల పాండు, ప్రధాన కార్యదర్శి సోమసాని అశోక్, గౌరవ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, బీజేపి సీనియర్ నాయకులు సహదేవ్ గౌడ్, లక్ష్మీ ప్రైడ్ అధ్యక్షులు ఆర్. సుధాకర్ రెడ్డి, టీచర్స్ కాలనీ మాజీ అధ్యక్షులు నరసింహా గౌడ్, మారుతి కాలనీ గౌరవ అధ్యక్షులు మహేందర్, రమణ, సీతారామ కాలనీ ఉపాధ్యక్షులు బోళ్ళ శ్రీనివాస్, సాయి కృష్ణ కాలనీ మురళి, మధుర నగర్ ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రమణ, చక్రిపురం ఉపాధ్యక్షులు డిఎం. కొండారెడ్డి, పి. భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, యాకయ్య, ఎర్రయ్య చంద్రారెడ్డి బుచ్చిరెడ్డి, ఆంజనేయులు, వెంకట్ రెడ్డి మహిపాల్ రెడ్డి, మాన్ సింగ్, రంజిత్ రెడ్డి, ముఖేష్ నాయక్, రమణ, బిజెపి సీనియర్ నాయకులు, కాంటెస్టెడ్ కౌన్సిలర్ టి. వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

## - రూ. 1300 కోట్ల విలువైన భూమి చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :బాచుపల్లి మండలం నిజాంపేట విలేజ్‌లో 13 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. ఈ భూమి విలువ దాదాపు రూ. 1300 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. సర్వే నంబరు 186, 191తో పాటు 334లలో ప్రభుత్వ భూమి కబ్జా అవుతోందని.. కాపాడాలని బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు హైడ్రాను కోరారు. కబ్జాలతో ఇప్పటికే కొంత భూమి ఆక్రమణలకు గురి అయ్యిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడాలంటూ హైడ్రాను కోరారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నంబరు 334లో ఇప్పటికే 4 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలు జరిగి శాశ్వత నివాసాలు కూడా వచ్చినట్టు నిర్ధారించుకుంది. నివాసాల జోలికి వెళ్లకుండా.. అక్కడ మిగిలి ఉన్న 13 ఎకరాల ప్రభుత్వ భూమిలో వెలిసిన తాత్కాలిక షెడ్డులను హైడ్రా తొలగించింది. 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే హైడ్రా బోర్డులు కూడా ఏర్పాటు చేసింది.

# కోర్టుకు హాజరైన తెలుగు తమ్ముళ్లు

**కుషాయిగూడ, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :స్కిల్ డెవలప్ మెంట్ స్కాం కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఈసీఐఎల్ లో చేపట్టిన ధర్నా నేపథ్యంలో కుషాయిగూడ పోలీసులు నమోదు చేసిన కేసు శుక్రవారం విచారణకు వచ్చింది. దీంతో తెలుగు తమ్ముళ్లు విచారణకు హాజరయ్యారు. 2023 సెప్టెంబర్ 9న అప్పటి వైసిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ అరెస్టులను నిరసిస్తూ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులపై నమోదు చేసిన కేసు శుక్రవారం కోర్టులో విచారణకు వచ్చింది. దీంతో కేసులో ఉన్న తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్, ఉప్పల్ ఇంచార్జీ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూడల సాంబమూర్తి గౌడ్,



టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ దూడల నిర్మలా గౌడ్, తెలుగు మహిళా నాయకురాలు సావిత్రి, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్, సీనియర్ నేతలు గొట్టిపాటి వెంకటేశ్వరావు, నాగరాజు తదితరులు విచారణకు హాజరయ్యారు.

# కుషాయిగూడకే మా మద్దతు : కాసుల పోచయ్య గౌడ్



**కుషాయిగూడ, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :జిహెచ్ఎంసి డివిజన్ల డీలిమిటేషన్ లో భాగంగా 16వ డివిజన్ కు కుషాయిగూడ పేరు పెట్టడానికి తాము మద్దతి స్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసుల పోచయ్య గౌడ్ అన్నారు. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఆరోగ్యం బాగోలేని కారణంగా బయటికి రాలేకపోయానని స్పష్టం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకునిగా డివిజన్ పేరును కుషాయిగూడ పెట్టే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు.

కుషాయిగూడ లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంతో పాటు కుషాయిగూడ శాంతివనం స్మశాన వాటికను సైతం కుషాయిగూడ డివిజన్ పరిధిలోనే ఉంచాలని ఆయన కోరారు. ఈ మేరకు డీలిమిటేషన్ విషయంలో కాప్రా సర్కిల్ కార్యాలయంలో స్వీకరిస్తున్న అభ్యర్థనలలో భాగంగా తన అభ్యర్థన పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విన్నవిస్తానని ఆయన తెలిపారు.

# జమ్మిగడ్డ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద



**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ)** :ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోనిజమ్మిగడ్డలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మిగడ్డ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఏఎస్ రావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, తాటి రవి, ఆర్. విజయ్ కుమార్, జిల్లా సురేష్, తాళ్లపల్లి మేగరాజు, స్టేట్ ఓబీసీ కన్వీనర్ మేదరి రామలింగమ్, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగం కిరణ్, మెగారాజ్, పులిగిల్ల బాలలింగం, ఎం. శ్రీనివాస్, పి. విజయ్ కుమార్, పి. పవన్, కుమార్ రెడ్డి, శెట్టి శ్రీనివాస్,




పెద్ది కిషన్, పడకంటి రాము, వినోద్ కుమార్, జెని కుమారస్వామి, భద్రగామ నరసింహ, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాలటౌన్,తెలంగాణ దిశ :** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలోఉంచుకొని పోలీస్‌యాక్ట్ 1861ప్రకారం నెలరోజుల పాటు డిసెంబర్31వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుం దనిజిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌తెలిపారు. పోలీసుఅధికారుల అను మతిలేకుండా ఎలా ంటి ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీ లు,పబ్లిక్ మీటింగులు, సభలు,సమావేశాలు నిర్వహించరదా ని,నిబంధనకు విరుద్ధదంగా డి.జే వినియోగించారాదనిఎస్పీ తెలిపా రు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టంకల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించా రు.పోలీసులకు జిల్లా ప్రజలు సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

## కాశీ కుర్రాడు వేదమూర్తికి మోడీ ప్రశంసలు

న్యూఢిల్లీ: 19 ఏళ్ల పండితుడు వేదమూర్తి దేవావ్రత్ మహేశ్ రేఖీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దండక్రామ పారాయణాన్ని పూర్తి చేసిన క్రమంలో ఆ కుర్రాడిని ప్రధాని మెచ్చుకున్నారు.

శుక్ల యజుర్వేదంలోని మధ్యాంధినిలో ఉన్న సుమారు 2000 మంత్రాలను ఆ యువకుడు పారాయణం చేశారు. వరుసగా 50 రోజుల్లో ఆ మంత్రాలను అతను వల్లించాడు. ఇదో గొప్ప ఘనత అని ప్రధాని మోదీ తన ప్రశంసలో పేర్కొన్నారు.

రాబోయేతరాలు ఈఅద్భుత ఘనతను గుర్తుంచుకుంటాయని అన్నారు. భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుర్రాడు సాధించిన ఘనతను గర్విస్తారన్నారు. ఎటువంటి అవరోధాలు లేకుండా శుక్ల యుజుర్వేదంలోని 2వేలమంత్రాలను ఆ యువకుడుపఠించినట్లు చెప్పారు.కాశీ నియోజకవర్గానికి చెందినఆ కుర్రాడుఆ పవిత్ర పట్టణంలో అసాధారణఫీట్‌ను సాధించడం పట్ల సంతోషంగాఉందని ప్రధాని అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ మెసేజ్ చేశారు.

ఆకుర్రాడికి సపోర్టు ఇచ్చిన కుటుంబసభ్యులకు, పండితులుకు, సంస్థలకు ప్రధాని థ్యాంక్స్ తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు అందరి సహకారం ఉండాలి

**పెద్దపల్లి,తెలంగాణ దిశ :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ న్యూ బెలివెర్ చర్చిలో బాల్య వివాహాలను అరికట్టడంలో అందరి సహకారం ఉండాలని జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త డా. దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత అన్నారు.బాల్య వివాహాలు,విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చునని వారు అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలోబాల్య వివాహాల నిర్మూలన అనే అంశంపై అవగాహన కల్పించారు. లింగ వివక్షత, బాలల హక్కులు, ఉన్నత విద్య,ఫోక్సో చట్టం, సఖి సేవలు, టోల్ ఫ్రీ నంబర్లు 1098, 181, 112, 14567, 155326 తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

# నిజాంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి తిమింగలాలు

## అనుమతి లేని నిర్మాణాలకు బాహాటంగా మద్దతు

## ప్రతి ఫ్లోర్ కు ఓ రేటు - మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి

## చక్రం తిప్పుతున్న "చైన్ మెన్లు"





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 19, (తెలంగాణ దిశ) :** నిజాంపేట సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో అనుమతి లేని నిర్మాణాలకు స్థానిక టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకరిస్తూ లక్షలాది రూపాయలు గడిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి పెడుతున్నారు. పలు ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండా చేపడుతున్న నిర్మాణాలకు స్థానిక చైన్ మెన్లు బహాటంగానే మద్దతునిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు అయిన బస్తీలలో ప్రభుత్వం నిర్దేశించిన 59 జీవో క్రమబద్ధీకరణ చేయకుండానే వ్యాపార వాణిజ్య సముదాయాలను ఎలాంటి అనుమతి లేకుండా నిర్మిస్తున్న వ్యాపారస్తుల నుండి నిజాంపేట్ సర్కిల్ చైన్ మెన్లు లక్షల రూపాయలను దండు కుంటున్నట్లు ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా రూపాంతరం చెంది సర్కిల్ కార్యాలయం ఏర్పడింది. దీంతో అటు మున్సిపల్ కార్పొరేషన్ ఇటు సర్కిల్ పూర్తి స్థాయిలో యంత్రాంగం సిద్ధం కాకపోవడంతో స్థానిక చైన్ మెన్లు అనుమతి లేని నిర్మాణాల నుండి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసుకుంటున్నట్లు జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అనుమతి లేని నిర్మాణాల నుండి లక్షలాది రూపాయలు దండుకుంటు న్న చైన్ మెన్లు అదే విధంగా పని చేస్తున్న తమ పైవారికి వాటాలు పంచు తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో చైన్ మెన్లు ఆగడాలకు అంతులేకుండా పోతుంది. ప్రధానంగా బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ ప్రధాన రహదారిలో ఇటీవల నిర్మాణం అవుతున్న రెండు నూతన . భవన నిర్మాణాల విషయంలో చైన్ మెన్ల అవినీతికి పరా కాష్టగా నిలిచిందని మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చర్చోపచర్చలు సాగిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో అనుమతి పొందాలంటే లక్షలాది రూపాయలు డెవలప్ మెంట్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తున్నందున అవి ఎగవేసే ధోరణితో బిల్డర్లు స్థానిక చైన్ మెన్లతో కుమ్మక్కై సర్కిల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఒక్కో వ్యాపార భవన నూతన సముదాయం సుమారు 600 గజాల పైననే ఉండడం అట్టి నిర్మాణాలకు జిహెచ్ఎంసి సర్కిల్ నుండి ఎలాంటి అనుమతులు లేకపోవడం గమనార్హం. ఈ విషయమై తూతూ మంత్రంగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది భవన నిర్మాణ యజమానులకు ఒకటో, రెండో నోటీసులు జారీ చేసి చర్యలకు ఉ పక్రమించకుండా భవన నిర్మాణ యజమానులకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేని నిర్మాణాలకు ప్రతి స్లాబ్ కు లక్షల్లో బేరసారాలు జరుపుతూ అందిన కాడికి అక్రమార్జనకు పాల్పడుతున్న చైన్ మెన్లు మున్సిపల్ కార్పొరేషన్ కు రావాల్సిన డెవలప్ మెంట్ నిధులను రానివ్వకుండా అడ్డుపడుతున్నారని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని కాలనీలలో గ్రౌండ్ ప్లస్ టు అనుమతులు పొంది చైన్ మెన్ల సహకారంతో ఐదు ఫ్లోర్లను నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. నిజాంపేట సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో ప్రస్తుతం ఈ తతంగం యదేచ్ఛగా జరుగుతూ మున్సిపల్ ఆదాయానికి కోట్ల రూపాయల నష్టాలను తెచ్చిపెడుతున్నాయి. దీనిని అడ్డుకోవాల్సిన నిజాంపేట సర్కిల్ అధికారులు చైన్ మెన్లు ఇచ్చే అమ్యామ్యాలతో చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇకనైనా స్పందించి నిజాంపేట్ సర్కిల్ ప్రాంతంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలను సీజ్ చేసి అక్రమాలకు పాల్పడుతున్న భవన యజమానులకు భారీగా అపరాధ రుసుం వేయాలని స్థానికులు కోరుతున్నారు.



**స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్ టిఎఫ్) ఎక్కడ..?**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపడానికి నిర్దేశించిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ ను గత సంవత్సర కాలంగా కోల్డ్ స్టోరేజ్ లోకి పంపించడంతో భవన నిర్మాణ యజమానులు ప్రభుత్వ ఆదేశాలను లెక్క చేయకుండా తమ నిర్మాణాలను పరిధికి మించి ఫ్లోర్లను నిర్మిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నాడు స్పెషల్ టాస్క్ ఫోర్స్ లో రెవెన్యూ, ఫైర్, పోలీస్ తదితర 17 విభాగాల నుండి అధికారులు సమన్వయంతో అక్రమ నిర్మాణదారులపై కఠిన నిర్ణయాలు తీసుకొని కూల్చివేతలకు పాల్పడిన విషయం తెలిసిందే. మారిన మున్సిపల్ కార్పొరేషన్ తీరుతో ఎస్ టిఎఫ్ లేని కారణంగా నిజాంపేట సర్కిల్లోని పలువురు బిల్డర్లు తమ నిర్మాణాలను పరిధికి మించి కొనసాగిస్తూ ప్రభుత్వా నికి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు నివేదించాల్సిన చైన్ మెన్లు బిల్డర్లతో కుమ్మక్కై అక్రమార్జనకు పాల్పడుతుండడంతో అక్రమ నిర్మాణాల జోరు ఊపందుకుంది. దీని నివారణకు ఇకనైనా గ్రేటర్





హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తాం- సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీ**

నిజాంపేట సర్కిల్ బాచుపల్లి ప్రధాన రహదారిలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న నూతన వ్యాపార సముదాయాలను త్వరలోనే కూల్చి వేస్తామని నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ దిశ ప్రతినిధితో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతి లేకుండా నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ నగర్ ప్రధాన రహదారిలోని రెండు వ్యాపార నూతన భవనాలను త్వరలోనే కూల్చి వేస్తామని స్పష్టం చేశారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం జిహెచ్ఎంసి సర్కిల్ గా మారినందున త్వరలో అదనపు సిబ్బంది రానున్నా రని, అనంతరం ప్రభుత్వ అనుమతి లేని నూతన నిర్మాణాలను తొలగించి వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# అతి చల్లని నీరు అనారోగ్యదాయకం..!



ఎండల్లో చాలామంది చల్లని నీరు తాగడానికే ఇష్టపడతారు. అయితే ఈ రోజుల్లో అందరూ అతి చల్లటి నీటి కోసం ఫ్రిజ్‌లో భద్రపర్చిన నీళ్లనే ఎక్కువగా ఎంచుకుంటారు.

ఇది బాగా చల్లగా ఉండడం వల్ల ఆరోగ్యాన్ని చాలా దెబ్బ తీస్తుందని నిపుణులు చెబుతున్నారు.

మలబద్ధకం : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల మలబద్ధక సమస్య వస్తుంది. ఎండ నుండి నీడకు వచ్చిన వెంటనే ఈ నీరు తాగినప్పుడు పేగులు కుంచించుకుపోతాయి. పొత్తికడుపు నొప్పి ఏర్పడుతుంది. తద్వారా మలబద్ధకం, జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు.

గుండె వేగంపై ప్రభావం : వేసవి కాలంలో ఫ్రిజ్ నీటిని ఎక్కువగా తాగడం వల్ల హృదయ స్పందన రేటు తగ్గుతుంది. ఇది గుండెపోటుకు కూడా కారణం కావచ్చు. చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై కూడా చెడు ప్రభావం పడుతుంది.


తలనొప్పి రావొచ్చు : ఫ్రిజ్ నీరు ఎక్కువసార్లు తాగడం వల్ల బ్రెయిన్ ఫ్రీజ్ సమస్య కూడా వస్తుంది. ఈ నీరు నరాల్లోకి చేరిన వెంటనే మెదడుకు సందేశాలు పంపుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇది తలనొప్పి సమస్యను కలిగిస్తుంది.

శక్తి తగ్గుతుంది : ఫ్రిజ్ నీరు తాగడం వల్ల జీవక్రియ వ్యవస్థ మం దగించి, కొవ్వునుసరిగ్గా విడుదలచేయలేరు.

కొన్నిసార్లుఇది బలహీ నత, అలసటను కూడా కలిగిస్తుంది. కాబట్టి ఫ్రిజ్‌లో చల్లబడిన నీటి కంటే మట్టి కుండల్లో చల్లబడిన నీటిని తాగడం మంచిది.

# రోజూ రన్నింగ్ లేదా వాకింగ్ చేస్తున్నారా..?

## అయితే ఈ ఆహారాలను తినండి..!



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు నిద్రించడం మాత్రమే కాదు, సరైన ఆహారాన్ని కూడా తీసుకోవాలి. రోజూ వ్యాయామం కూడా చేయాలి. ఈ క్రమంలోనే డబ్బులు ఖర్చు పెట్టి ఖరీదైన జిమ్‌లకు వెళ్లడం ఇష్టం లేని వారు తమకు ఉన్న స్థలంలో లేదా పార్కులు, రహదారులపై ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. వాకింగ్, రన్నింగ్ తదితర వ్యాయామాలకు ఎలాంటి ఖర్చు చేయాల్సిన పనిలేదు. ఎవరైనా సరే ఈ వ్యాయామాలను సులభంగా చేయవచ్చు. వీటి వల్ల శరీరం ఫిట్‌గా ఉండడమే కాదు, వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అయితే ఈ వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా సనైన ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడే శక్తి లభించి ఉత్సాహంగా మరింత ఎక్కువ వ్యాయామం చేస్తారు. బాదంపప్పు..: వ్యాయామాలు చేసేవారు సరైన ఆహారం తినకపోతే శక్తి లభించదు. దీంతో వ్యాయామంపై ఆసక్తి తగ్గిపోతుంది. కనుక రన్నింగ్ లేదా వాకింగ్ వంటి వ్యాయామాలు చేసేవారు తమ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. పలు రకాల ఆహారాలను తింటే శక్తి లభించి ఆయా వ్యాయామాలను మరింత ఉత్సాహంగా చేస్తారు. అలాగే కండరాలకు పోషణ కూడా లభిస్తుంది.

# బాల్యంలోనే.. ఆర్థిక అక్షరాస్యత

నేటితరం తల్లిదండ్రులు.. పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచుతున్నారు. ముఖ్యంగా.. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వాళ్లే ఈ ట్రెండ్‌ను ఎక్కువగా ఫాలో అవుతున్నారు. అయితే, ఇలా పిల్లలకు డబ్బు విలువ తెలియకుండా పెంచడం ఏమాత్రం మంచిదికాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. పిల్లలకు బాల్యంనుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచాలని సూచిస్తున్నారు. లేకుంటే.. భవిష్యత్తులో దుబారాకు మారుపేరుగా నిలుస్తారని హెచ్చరిస్తున్నారు.

పిల్లలకు అడిగినంత కాకుండా.. తక్కువ పాకెట్ మనీ ఇవ్వండి. ఎక్కువ కావాలంటే.. ఇంటిపనులు చేసి సంపాదించుకోవాలని చెప్పండి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఇంటి పనులు నేర్చుకుంటారు. డబ్బును పొదుపు చేయడం అలవాటు చేసుకుంటారు. వారికి పని విలువ, డబ్బు విలువ తెలియడంతోపాటు, క్రమశిక్షణ కూడా అలవడుతుంది. కాబట్టి, పిల్లలకు చిన్నతనం నుంచే పనులు చేయడం నేర్పించాలి. డబ్బు సంపాదించడం ఎంత కష్టమో వాళ్లకు అర్థమయ్యేలా చూడాలి.

పిల్లలకు మామూలు కిడ్డీ బ్యాంకులకు బదులుగా.. గ్లాసుతో తయారైన కిడ్డీ బ్యాంకులను ఇవ్వండి. అందులో జమచేసే డబ్బులు రోజురోజుకూ పెరుగుతూ వారికి కనిపిస్తుంటే.. వారిలోనూ డబ్బులు ఇంకాఇంకా పొదుపు చేయాలన్న ఆసక్తి పెరుగుతుంది.

మీ నెలవారీ ఖర్చులు, ఇంటి బడ్జెట్ గురించి పిల్లలకు చెప్పండి.



మీ సంపాదన, ఖర్చులు, పొదుపు.. ఇలా అన్ని విషయాలను వారితో పంచుకోండి. దీనివల్ల మీ ఆదాయానికి తగ్గట్టుగానే ఖర్చు చేయడం అలవాటుగా మార్చుకుంటారు.

డబ్బులను ఖర్చు పెట్టేముందు..

ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునేలా పిల్లలకు మార్గనిర్దేశం చేయండి. ఏదైనా వస్తువును కొనుగోలు చేసేముందు.. నిజంగా ఆ వస్తువు అవసరమా? లేదా అనేది నిర్ధారించుకోవాలని చెప్పండి. ఈ అలవాటు.. దుబారాను తగ్గిస్తుంది.

అన్నిటికన్నా ముందు.. మీరు మారండి. దుబారా ఖర్చులను తగ్గించుకోండి. ముఖ్యంగా పిల్లలతో కలిసి బయటికి వెళ్లినప్పుడు డబ్బులను ఇష్టారాజ్యంగా ఖర్చుపెట్టకుండా.. పొదుపు పాటించండి. అప్పుడే పిల్లలు కూడా మిమ్మల్ని అనుసరిస్తారు.

# ఉల్లికాడలతో సూప్ తయారు చేసి తాగితే..

ఉల్లికాడలు మనకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. కానీ వీటిని చాలా మంది అంతగా వాడరు. ఉల్లికాడలను కొందరు కూరల్లో వేస్తుంటారు. అయితే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే ఇవి అనేక లాభాలను అందిస్తాయి. ఉల్లికాడల్లో మన శరీరానికి ఉ పయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఉల్లికాడలను తరచూ ఆహారంలో భాగం చేసుకున్నా లేదా ఉల్లికాడలతో జ్యూస్ తయారు చేసి రోజూ 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తున్నా ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఉల్లికాడల్లో కెమోఫెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక ఫ్లేవనాయిడ్. రక్తనాళాలపై పడే ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తం సాఫీగా ప్రసారం అయ్యేట్లు చేస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. బీపీ నియంత్రణలో..: ఉల్లికాడలను తరచూ తీసుకుంటే హైబీపీ నియంత్రణలో ఉంటుంది. వీటిల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక వీటిని తరచూ తింటే ఎముకలు దృఢంగా మారి, ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా చూస్తాయి. ఉల్లికాడల్లో ఉండే ఫోలేట్లు గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి. ఉల్లికాడలను తరచూ తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాదు. ఉ ల్లికాడల్లో క్రోమియం అధికంగా ఉంటుంది.

# ఔటర్ రింగు రోడ్డు వరకు సిటీనే..



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిని వి స్తరించి, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈమేరకు జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశంలోనూ ఈ అంశాన్ని టేబుల్ ఎజెండాగా పెట్టి ఆమోదించారు. అయితే, కాగితంపై ఈ నిర్ణయం ఎంత అద్భుతంగా కనిపిస్తుందో.. ఆచరణలో దీని వెనుక అంతటి కఠినమైన సవాళ్లు ఉన్నాయన్నది పాలనా నిపుణుల మాట. అసలు ప్రభుత్వం ఎందుకు ఈ నిర్ణయం తీసుకుంది.. దీని వల్ల సామాన్యుడికి ఒరిగేదేంటి..? క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిక్కుముడులేంటి..? జీహెచ్ఎంసీని విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యం వినడానికి బాగానే ఉన్నా.. ఆచరణలో మాత్రం అడుగడుగునా సవాళ్లు ఎదురుకానున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం కోటికి పైగా జనాభా ఉంది. విస్తరణ తర్వాత 2 కోట్లకు పెరగనుంది.అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు సగం జీహెచ్ఎంసీ పరిధిలోనే ఉంటుంది. జీహెచ్ఎంసీ పరిధి ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్లు. విస్తరణ తర్వాత దాదాపు 2,735 చదరపు కిలోమీటర్ల వరకు ఉండనుంది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ వార్షిక బడ్జె ట్ 8 వేల కోట్లు దాటగా.. విస్తరణ తర్వాత రూ.15 వేల కోట్లు దాటే అవకాశాలున్నా యి. విలీనం జరిగితే ప్రభుత్వం ముందుకు వచ్చే అత్యంత క్లిష్టమైన సమస్య సిబ్బంది కొరత. ప్రస్తుతం 650 చ.కి.మీ పరిధిలో ఉన్న జీహెచ్ఎంసీనే సిబ్బంది కొరతతో అల్లాడుతోందిపారిశుధ్య కార్మికులు, దోమల నివారణ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే చెత్త సేకరణ, రోడ్ల నిర్వహణ కష్టంగా ఉంది. ఇప్పుడు అదనంగా 1400 చ.కి.మీ విస్తీర్ణం వచ్చి చేరితే.. ఈ సమస్యలను ఎలా పర్యవేక్షిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కొత్తగా వేలసంఖ్యలో ఉద్యోగులను నియమించే ఆర్థిక స్తోమత ప్రభుత్వానికి ఉందా అన్నది ప్రశ్నార్థకమే. సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించినా, వారి జీతభత్యాలు తడిసి మోపెడవుతాయి.సిబ్బందిని పెంచకుండా విలీనం చేస్తే.. అటు నగరంలో నూ, ఇటు శివార్లలోనూ సేవలు పడకేసే ప్రమాదం ఉంది. శివారు ప్రాంతాల్లో ఇంకా చాలా చోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేదు. సెప్టిక్ ట్యాంకులపైనే ఆధారపడుతున్నారు. జీహెచ్ఎంసీలో కలిపాక వాటన్నిం టికీ డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలంటే వేల కోట్లు ఖర్చవుతుంది. అలాగే మంచినీటి సరఫరా కోసం జలమండలి తన నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలి. ప్రస్తుతం ఉన్న పైప్‌లైన్లు శివా రు కాలనీల దాహార్తిని తీర్చలేకపోతున్నాయి.ప్రభుత్వం ప్రస్తుతం పన్నులు పెంచబోమని చెబుతున్నప్పటికీ..ఏకీకృత పాలన వచ్చాక పన్నుల ఏకీకరణ తప్పనిసరి అవుతుంది. ప్రస్తుతం చిన్న మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను తక్కువగా ఉంది. జీహెచ్ఎంసీలో విలీనమైతే.. నగరంతో సమానంగా కాకపోయినా, ప్రస్తుతం ఉన్నదాని కంటే కచ్చితంగా పన్నులు పెరుగుతాయి. చెత్త సేకరణ ఛార్జీ లు, నీటి బిల్లులు, నాలా పన్ను వంటివి అదనపు భారం కావచ్చు. ఇది మధ్యతరగతి ప్రజ లకు ఆందోళన కలిగించే అంశం. 2007లో అప్పటి ప్రభుత్వం 12 మున్సిపాలిటీలను కలిపి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసింది.అల్వాల్,ఉప్పల్, కాప్రా, మల్కాజ్‌గిరి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్ వంటి ప్రాంతాలు నగ రంలో కలిశాయి. విలీనమై 17 ఏళ్లు గడిచినా .. మల్కాజ్‌గిరి, ఉప్పల్, కాప్రా వంటి ప్రాం తాల్లో నేటికీ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. చిన్నపాటి వర్షానికే రోడ్లు మునిగిపోతున్నాయి. అంటే, కేవలం విలీనం చేసినంత మాత్రాన అభివృద్ధి జరగదని తేటతెల్లమైంది. సరైన ప్రణాళిక, సరిపడా నిధులు లేకుండా విలీనం చేస్తే.. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ఈసారి పక్కా ప్రణాళికతో వెళ్తేనే ఫలితం ఉంటుందని వారు చెబుతున్నారు.విలీన నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి మాత్రం పెద్ద వరంగా మారనుంది. జీహెచ్ఎంసీ లిమిట్స్ అనే ట్యాగ్ పడితే చాలు.. భూముల రేట్లు అమాంతం పెరుగుతాయి. పెద్దఎత్తున వెంచర్లు, హైరైజ్ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు వస్తాయి. బిల్డింగ్ పర్మిషన్లు సులభతరం అయితే ద్వారా నిర్మాణ రంగం ఊపందుకుంటుంది. రిజిస్ట్రేషన్లు, బిల్డింగ్ పర్మిషన్ల ద్వారా ఖజానాకు భారీగా ఆదాయం సమకూరుతుంది అయితే, ఓఆర్ఆర్ లోపల ఇంకా వందలాది గ్రామాలు, వ్యవసాయ భూములు ఉన్నాయి. విలీనంతో ఈ ప్రాంతాల్లో పట్టణీకరణ వేగ వంత మై.. గ్రామీణ సంస్కృతి, వ్యవసాయం పూ ర్తిగా కనుమ రుగయ్యే ప్రమాదం ఉంది. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురై కాంక్రీట్ జంగిల్స్‌గా మారే ముప్పు లేకపోలేదు. హై డ్రా వంటి సంస్థలు ఉన్నా.. రియల్ మాఫియాను అడ్డుకోవడం సవాలే.జీహెచ్ఎంసీ విస్తరణ అనేది కాలగమనంలో జరగాల్సిన పరిణామమే. అంతర్జాతీ య నగరంగా ఎదగాలంటే ఇది అవసరం. కానీ, ఇది కేవలం సరిహద్దులు మార్చే ప్రక్రియగా మిగిలిపోకూడదు. సామాన్యుడికి మెరుగైన జీవన ప్రమాణాలు, నాణ్యమైన రోడ్లు, స్వచ్ఛమైన నీరు, కాలుష్యరహిత వా తావరణం అందించినప్పుడే ఈ మెగాసిటీ కల సాకారంఅవుతుంది. లేదంటే, సమస్య ల చదరంగంలోహైదరాబాద్ మరో క్లిష్టమైన పరిస్థితిలో బందీ అవుతుంది. బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్ పెంచే క్రమంలో.. బస్తీవాసుల బతుకులు చిత్రవధ కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. విలీనమవుతున్న 27 మున్సిపాలిటీల్లో ఆర్థికంగా భారీ వ్యత్యాసాలు ఉన్నాయి.మున్సిపాలిటీలుగా మణికొండ, నార్సింగి,కొంపల్లి, బండ్లగూడ జాగీర్, తెల్లాపూర్ వంటివి రియల్ ఎస్టేట్ బూమ్‌తో కాసుల వర్షం కురిపిస్తున్నాయి. అక్కడ మౌలిక వసతులు కొం త మెరుగ్గా ఉన్నాయి. పూర్ మున్సిపాలిటీలుగా జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగా రం, తుక్కుగూడ, జల్‌పల్లి వంటి మున్సిపాలిటీలు ఆదాయం లేక,కనీస రోడ్లు, డ్రైనేజీ లేక సతమతమవుతున్నాయిఅయితే ధనవంతులైన మున్సిపాలిటీల నుంచి వచ్చేమి గులు ఆదాయాన్ని, పేద మున్సిపాలిటీల అభివృద్ధికి మళ్లించే అవకాశం ఉంది. దీనివల్ల సమతూకం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

మణికొండ, నార్సింగి వాసులు తమ పన్నుల డబ్బు తమ ప్రాంత అభివృద్ధికి కాకుండా వేరే చోటికి మళ్లిస్తారేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇది భవిష్యత్తులో స్థానికంగా అసంతృప్తికి దారితీయవచ్చు.భవిష్యత్ పరిపాలన ఎలా ఉండాలి?.. విలీనం విజయవంతం కావాలంటే ప్రభుత్వం ఈకిందిచర్యలు తప్పక తీసుకోవాలని పట్టణ ప్రణాళిక నిపుణులు సూచిస్తున్నారు. మొత్తం నగరాన్ని ఒకే కమిషనర్ పాలించడం అసాధ్యం. ప్రస్తుతం ఉన్న 6జోన్లను 10-నుంచి 12 జోన్లకు పెంచాలి. జోనల్ కమిషనర్లకు పూర్తి ఆర్థిక, పరిపాలన అధికారాలు ఇవ్వాలి. చిన్న చిన్న సమస్యలకు హెడ్ ఆఫీస్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదు.విలీన ప్రాంతాల అభివృద్ధికి వచ్చే ఐదేళ్ల పాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. కేవలం అక్కడి పన్నుల ఆదాయంపైనే ఆధారపడకుండా.. ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో నిధులు ఇవ్వాలి.యుద్ధ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలి. ప్రతి 500 ఇళ్లకు ఒక పారిశుధ్య కార్మికుడు ఉండేలా చూడాలి. ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గ్రోత్ కారిడార్లలో ప్రజా రవాణాను మెట్రో, బస్సులు విస్తరించాలి. లేదంటే ట్రాఫిక్ సమస్యలు నరకప్రాయంగా మారుతాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ భారీ నిర్ణయం వెనుక ప్రధానంగా మూడు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. సమగ్ర అభివృద్ధి ప్రస్తుతం కోర్ సిటీ పాత ఎంసీహెచ్ ఒకలా, విలీన ప్రాంతాలు మరోలా, శివారు మున్సిపాలిటీలు ఇంకోలా అభివృద్ధి చెందుతున్నాయిఒక రోడ్డు వేయాలన్నా, డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలన్నా.. ఒక మున్సిపాలిటీ దాటగానే మరో మున్సిపాలిటీ అనుమతులు, నిధుల కొరత అడ్డంకిగా మారుతోంది. ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని ఒకే పాలనా గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మాస్టర్ ప్లాన్‌ను ఏకతాటిపై అమలు చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌ను మెగా సిటీగా ప్రాజెక్ట్ చేయాలంటే జనాభా, విస్తీర్ణం కీలకం2 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, సుమారు 2 కోట్ల జనాభాతో కూడిన నగరం ఏర్పడితే.. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ , జైకా వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి భారీ నిధులు, రుణాలు పొందడం సులభమవుతుంది. రాజకీయంగా చూస్తే.. శివారు ప్రాంతాల్లో ఉన్న వివిధ సమీకరణాలను ఒకే గొడుగు కిందకు తేవడం ద్వారా పాలనపై పట్టు సాధించవచ్చని, తద్వారా నియోజకవర్గాల పునర్విభజన లేదా వార్డుల పెంపు ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

విలీన నిర్ణయం వెలువడగా నే అధికారులు తెర వెనుక భారీ కసరత్తు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గత కొన్ని రోజులుగా వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. వారు ప్రధానంగా దృష్టి పెట్టిన అంశాలుప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 150 వార్డులు ఉన్నాయి. జనాభా ప్రాతిప దికన చూస్తే.. కొన్ని వార్డుల్లో లక్షల్లో జనం ఉంటే,మరికొన్నింటిలో వేలల్లోనే ఉన్నారు.

ఈ అసమానతలను తొల గించి, కొత్తగా వచ్చే 27 మున్సిపాలిటీలను కలుపుకుని వార్డుల సంఖ్యను 250కు పెంచాలని అధికారులు ప్రణాళిక రచిస్తున్నారు. ప్రస్తుతం ఒక సర్కిల్ రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించి ఉంటోంది. దీనివల్ల పాలనాపరమైనఇబ్బందులు వస్తున్నాయి. దీన్ని సవరించి..ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు సర్కిళ్లు ఉండేలా డీలిమిటేషన్ చేస్తున్నారు. ఇప్పటికే కాప్రా, బేగం పేట్ సర్కిళ్లలో ఈ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 28 సర్కిళ్లలో పనులు జరుగుతున్నాయని సమాచారం.

# రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ:** ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సివిల్ సప్లై,ట్రాన్స్ పోర్ట్, గ్రామీ ణాభివృద్ధి, వ్యవసాయ, కోపరేటివ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశ ంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని అన్నారు.కొన్ని కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు అందుబాటులో ఉండడం లేదని, ట్యాబ్ ఎంట్రీ చేసి నివేదికలు అందించే విషయం ఆలస్యం అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో లేని నిర్వాహకులను సస్పెండ్ చేస్తామని, అలాగే సంబంధిత అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. కొను గోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇంచార్జీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, ప్రతి రోజు రిజిస్టర్లు లో నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్రతి రోజు తేమ శాతం పరీక్షించి రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఏ రోజు కారోజు కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు.రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ఐరిస్ ద్వారా ట్యాబ్ ఎంట్రీ చేయించుకోవాలని సూచించారు.

ధాన్యంకొనుగోలు పై అన్ని శాఖల నుండి ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద బోర్డు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు.24గంటలలో ట్యాబ్ఎంట్రీ చేయాలని సెంటర్ల వారిగా, మండలాల వారిగా నివేదిక అందించాలని తెలిపారు.మండలాలలోమండల ప్రత్యేక అధికారులుతహసిల్దార్లు ప్రతి రోజు పర్యవేక్షణకు పంపిస్తానని ఆలసత్వం వహిస్తే కేంద్రాల ఇంచార్జీలను సస్పెండ్ చేస్థానాన్ని,అలాగే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. సమన్వయం ఉండాలని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో అదనపుకలెక్టర్ అశోక్ కుమార్,పౌరసరఫరాల అధికారి కిరణ్‌కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, ఆర్టిఓ సంధాని, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను సన్మానించిన టీఎన్జీవో



**కరీంనగర్,తెలంగాణ దిశ :** ప్రజాసేవ, పరిపాలన, వినూత్న కార్యక్రమాల రూపకల్పనలో చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రతిష్ఠాత్మక భారత్ గౌరవ్ అవార్డు ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, అనాథలు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నాం జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనాధ బాలికకు వివాహం నిర్వహించడం మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిందన్నారు. శుక్రవారం సభ పేరిట ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం మహిళల అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే భావనతో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలందరికీ 50 వేల ఖరీదైన ఉచిత వైద్య పరీక్షలు చేయించడం గొప్ప విషయమని అన్నారు. సంస్కృతులను స్వయంగా నేర్చుకుంటూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన అరుదైన అధికారిణి పమేళా సత్పతి గారేనని అన్నారు. బధిర విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకోవడానికి స్వయంగా సైన్ లాంగ్వేజ్ నేర్చుకుని దివ్యాంగుల కోసం విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షకార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, తిరుమల శారద, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు- కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, లవ్ కుమార్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజన్న ధర పతనం

**- అమెరికాతో మోడీ ఫ్రీ ట్రేడ్ ఒప్పంద ఫలితం**

**- క్వింటాలు రూ.2,100 నుంచి రూ.1,800కు తగ్గుదల**

**- ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2,400**



**ఒంగోలు,తెలంగాణ దిశ:**మల్టీఫెక్స్ థియేటర్లలో పాప్‌కార్న్ రూ.300 అని ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో నిత్యం వింటున్నాం. సినిమాపై చర్చ సాగినప్పుడల్లా ఇదే ముందుకు వస్తోంది. ఒకచిన్న గ్లాస్ మొక్కజన్న లతో తయారు చేసే పాప్‌కార్న్ ధర అది. దాన్ని పండించే రైతులకు ఎంత ధర ఇస్తున్నారో వింటో విస్తుపోవాల్సిందే. మొక్కజన్న క్వింటాలు ధర రూ.1,800కు పడిపోయింది. ప్రభుత్వమేమైనా భారీ ధర నిర్ణయించిందా? అంటే అదీ లేదు. కనీస మద్దతు ధరే రూ.2,400. ఈ పాప్‌కార్న్‌పై సాగే చర్చలో రైతులకు ఏం దక్కుతుంది? వ్యాపా రులకు ఏం దక్కుతుందో ఆలోచించాల్సిన తరుణం. ఏ పంటకూ గిట్టుబాటు ధరల్లేవని రైతులు గగ్గోలు పెడుతుంటే పాలకులకు పట్టడం లేదు. విదేశాల నుంచి అవసరం లేకున్నా ఆయా దేశాల, ముఖ్యంగా అమెరికా ఒత్తిళ్లకు తలగ్గి పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల ఇక్కడ వాటి ధరలు పడిపోతున్నాయి. ఇప్పటికే శనగల దిగుమతుల వల్ల గింజకొనే నాథుడు కనిపించడం లేదు. కోల్ట్‌స్టోరేజీల్లో ప్రస్తుతం 14 లక్షల క్వింటాళ్లు మూలుగుతున్నాయి. తాజాగా మొక్కజన్న పండించిన రైతుల పరిస్థితీ దయనీయంగా మారింది. అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఒత్తిళ్లకు తలగ్గి ఫ్రీ ట్రేడ్ ఒప్పందం చేసుకున్న ఫలితంగా ఇక్కడ మొక్కజన్న ధర వారం రోజుల్లోనే క్వింటాలుకు రూ. 300కు పడిపోయింది. కనీస మద్ద తు ధర దక్కడం లేదు. మార్కెట్లో కొనేవాళ్లే కనిపించడం లేదు. దాణా కంపెనీలు విదేశాల నుంచి వస్తున్న దిగుమతులను తీసుకునేలా ముందు గానే ఇండెంట్లు తీసుకుంటున్నాయి. దిగుమతి చేసుకునే వాటినే దాణా కంపెనీలు వినియోగిస్తాయి. స్థానికం గా పండించిన మొక్కజన్నను కొనడా నికి వ్యాపారులు ముందుకు రావడం



లేదు. ఒకవేళ వచ్చినా ధర తగ్గించేస్తు న్నారు. దిగుమతుల వల్ల ఇక్కడి పంటకు డిమాండ్ తగ్గుతోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొక్కజన్న సాగు భారీగా పెరిగింది. పొగాకు, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా మొక్కజన్నను సాగు చేస్తున్నారు. కోళ్ల పరిశ్రమ వచ్చాక కూడా మొక్కజన్న సాగుపై రైతులు ఎక్కువ దృష్టి సారించారు. అన్ని రకాల దాణాల్లో వీటిని వాడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఖరీఫ్, రబీలో కలిపి మొక్కజన్న 21,865 ఎకరాల్లో సాధారణ విస్తీర్ణం ఉంది. 25 వేల ఎకరాలకుపైగా మొక్కజన్న సాగు చేస్తున్నారు. ఎకరాకు 35 నుంచీ 40 క్వింటాళ్ల వరకూ దిగుబడి ఉంది. అమెరికాతో ఒప్పందం నేపథ్యంలో దిగుమతుల వల్ల వ్యాపారులు ధర దిగ్గోస్తున్నారని రైతు సంఘాల నేతలు చెబుతున్నారు. పైగా మొక్కజన్న, సోయాబీన్ జన్యుమార్పిడి చేసిన పంటను దిగుమతి చేసుకుంటున్నారు. దాన్ని ఇక్కడ సాగు చేయడానికి వీలుంటుందా? అంటే సాధ్యం కాదని చెబుతున్నారు. వీటితోపాటు ఇప్పుడు స్వీట్‌కార్న్ రూపంలోనూ విదేశాల నుంచి పచ్చి కండెలు దిగుమతి అవుతున్నాయి. ఫలితంగా స్థానిక పండించిన పంటపై ధరల ప్రభావం తీవ్రంగా ఉంది. దిగుమతులు చేటు కలిగిస్తున్నాయని తెలిసినా ట్రంపు దెబ్బకు కేంద్రం ఒప్పందాలు చేసుకుంది. మనపై అన్ని రకాల ఆంక్షలు విధించినా పట్టించుకోవడం లేదని, ఆ దేశానికి భయపడి చేసుకున్న ఫ్రీట్రేడ్ ఒప్పందాల వల్లనే దేశంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోతోందని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ఆందోళన వ్యక్తం చేశారు.



# బహుళ అంతస్తుల్లో భద్రత ఏదీ..?

## హాంకాంగ్ ఘటన నుంచైనా గుణపాఠాలు నేరుస్తారా? ఎన్‌వోసీ ఇచ్చి చేతులు దులుపుకుంటున్న ఫైర్ విభాగం

### ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి - 18 అంతస్తులు దాటితే హ్యాండ్స్ అప్..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**విశ్వనగరంలా అభివృద్ధి చెందుతున్నది. నగరం నలువైపులా విస్తరిస్తున్నది. ఎటూ చూసినా బహుళ అంతస్తులే వెలుస్తున్నాయి. ఆకాశమే హద్దుగా యేడాదికి ఏడాది అంతస్తులు పెరుగుతున్నాయి. వాటి భద్రతకు భరోసా ఎక్కడుంది..? అగ్నిప్రమాదాలు సంభవిస్తే.. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే అగ్నిమాపక వ్యవస్థ ఉందా? అంటే లేదనే సమాధానం వస్తోంది.

అగ్నిప్రమాదాన్ని నియంత్రించే పరికరాలు అందుబాటులో ఉన్నాయా అంటే..అవేమీ లేవంటున్నారు. ఇటీవల హాంకాంగ్‌లో జరిగిన అగ్ని ప్రమాదాలు వస్తే ప్రాణాలకు భద్రత ఏదని బహుళ అంతస్తుల్లో నివసిస్తున్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం అనుకోకుండా వచ్చేది అలాంటి ప్రమాదాలను ఎదుర్కొవడానికి కావాల్సిన పరికాలు, యంత్రాలు ప్రభుత్వం దగ్గర సిద్ధంగా ఉండాలి.. కాని మన తెలంగాణ ప్రభుత్వం మాత్రం అలాంటి ఆలోచనే చేయడం లేదు.. హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రధాన నగరాల్లో తరుచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తూ ఆస్తి నష్టంతోపాటు ప్రాణ నష్టం కూడా జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

ఇటీవల హాంకాంగ్‌లో 30 బహుళ అంతస్తుల సముదాయంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో వందల సంఖ్యలో మరణాలు చోటు చేసుకున్నాయి. అలాంటి ఘటనల నుంచి కండ్లు తెరవాల్సిన అవసరముంది. హైదరాబాద్‌లో 18 అంతస్తుల భవనాల్లో ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగిందంటే నివారించేందుకు కావాల్సిన యంత్రాలు మన అగ్నిమాపక శాఖ దగ్గర లేవు.

అంటే18 అంతస్తులపైన ప్రమాదం జరిగిందంటే ప్రభుత్వం చేతెలెత్తేసే పరిస్థితి. హైదరాబాద్ మహానగరం విశ్వనగరంలా అభివృద్ధి చెందుతూ నలువైపులా విస్తరిస్తున్నది. ఎటూ చూసినా బహుళ అంతస్తులే వెలుస్తున్నాయి. 63 అంతస్తుల వరకు అపార్ట్‌మెంట్ నిర్మాణాలకు హెచ్ఎండీఏ అనుమతులు ఇవ్వడంతో ఆకాశమే హద్దుగా యేడాదికి ఏడాది అంతస్తులు పెరుగుతున్నాయి.

ఇలా బహుళ అంతస్తుల భవనాలు పెరుగుతున్నా, వాటి భద్రతకు భరోసా ఎక్కడుంది.. ఊహించని అగ్నిప్రమాదాలు సంభవిస్తే, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే వ్యవస్థ అగ్నిమాపక శాఖ వద్ద ఉందా? అంటే లేదనే సమాధానం వస్తోంది.

18 అంతస్తులకుపైన ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే అక్కడ మంటలను ఎలా ఆర్పేస్తారు, అక్కడ చిక్కుకున్న వారిని ఎలా రక్షిస్తారు, అగ్నిప్రమాదాన్ని నియంత్రించే పరికరాలు అందుబాటులో ఉన్నాయా? అంటే.. అవేమి లేవనే సమాధానాలు వస్తుండడంతో నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన అగ్నిమాపక శాఖలో ప్రమాదాలను నివారించేందుకు కావాల్సిన అత్యాధునిక పరికరాలను సమకూర్చాల్సిన అవసరం ఉంది. ఇతర రాష్ట్రాలు, దేశాలు ఏ విధంగా పరికరాలను సమకూర్చుకుంటున్నాయో పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది.

**మన వద్ద పరికరాలు అంతంత మాత్రమే..!:** బ్రోంటో స్కై లిఫ్ట్‌లు రెండు అగ్నిమాపక శాఖ వద్ద ఉండగా, ఇవి 54 మీటర్ల ఎత్తు వరకు (18 ఫ్లోర్ల వరకు), ఒక ఇంపోర్టెడ్ రిస్క్యూ టెండర్ , రిస్క్యూ టెండర్స్ 4, ఒక హజ్మత్ వాహనం, ఒక డీసీపీ టెండర్స్, ఒక స్నోర్కెల్, మల్టీపర్పస్ టెండర్లు 68, అడ్వాన్స్ వాటర్ టెండర్లు 9, వాటర్ కమ్ ఫోమ్ టెండర్లు 9,160 వాటర్ టెండర్లు, 18 మినీ వాటర్ టెండర్లు, 21 వాటర్ బ్రౌజర్లు, ఐదు వాటర్ లారీలు, 29 మిస్ట్ జీప్ ఇలా ప్రమాదాలను నిలువరించేందుకు ఉపయోగించే వాహనాలు అగ్నిమాపక శాఖ వద్ద 827 ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా అగ్నిమాపక శాఖలో 714 ఖాళీలున్నాయి.

**ఢిల్లీ, ముంబాయిలలో..:** అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు కావాల్సిన పరికరాలను సమకూర్చుకోవడంలో ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు మన తెలంగాణ కంటే చాలా ముందున్నాయి. అక్కడ అగ్నిప్రమాద నిబంధనలకు సంబంధించిన చట్టాల అమలు కూడా పకడ్బందీగా అమలు చేస్తూ, ఎప్పకటిప్పుడు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఢిల్లీలో 110 మీటర్లపై అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు కావాల్సిన స్కై లిఫ్ట్‌లు, ఫైర్ ఫైటింగ్ పరికరాలు ఉండగా, ముంబాయిలో 50 అంతస్తుల వరకు చేరుకునే ఫైర్ ఫైటింగ్ వ్యవస్థలు ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. అదే విదేశాలలో మరింత మెరుగ్గా, అధునిక వ్యవస్థను అమలు చేస్తున్నారు.

సింగపూర్, దుబాయ్, అమెరికా, అస్ట్రేలియా, జర్మనీ, జపాన్, కెనడా, లండన్ దేశాలలో అధునాతన పరికాలు అందుబాటులో ఉన్నాయి. అక్కడ తరుచూ తనిఖీలు చేయడం, అగ్నిమాపక నియంత్రణ వ్యవస్థ ఆయా భవనాల్లో ఎలా ఉందనే విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, నిర్వాహకులు కూడా అప్రమత్తంగా ఉండేలా చేయడంలో అక్కడి వ్యవస్థలు పకడ్బందీగా పనిచేస్తాయి.

**ఇక్కడ హడావుడే :** భారీ అగ్నిప్రమాదాలు సంభవించగానే ఇక్కడ అగ్నిమాపక శాఖ హడావుడి చేస్తుంటుంది. అన్ని భవనాల్లో ప్రమాద నివారణ నిబంధనలు, పరికాలు పరిశీలిస్తామని చెబుతూ రెండు మూడు రోజులు హడావుడి చేసి, సమస్య సర్దుమణగగానే ఆ విషయాన్ని వదిలేస్తుండడం గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతోంది. గతంలో అగ్నిప్రమాదాలు ఎందుకు జరిగాయి, అవి జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మాత్రం దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం అగ్నిమాపక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడం కూడా దీనికి కారణం. అగ్నిప్రమాదంపై ఒక్కో విభాగం ఒక్కో విశ్లేషణ ఇస్తోంది. ఎక్కువగా షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదాలు సంభవించాయంటూ ప్రమాద సమయంలో చర్చ జరిగినా చివరకు అది తమకు సంబంధం లేదంటూ ఆశాఖ చెబుతూ చివరకు ఆ ప్రమాదానికి అసలు కారణం ఎవరో తేల్చని పరిస్థితి. ఆయా విభాగాలు, పోలీసులకు వచ్చే ఫోరెన్సిక్ నివేదికలకు పొంతన ఉండడం లేదనే విమర్శలు ఉన్నాయి.

**బహుళ అంతస్తుల యజమానులు ఏం చేయాలి?:** భవనం భద్రత బాధ్యత నిర్మాణదారుడిపై ఎక్కువగా ఉంటుంది. బహుళ అంతస్తుల భవనాల్లో ఫైర్ అలారమ్, స్మోక్ డిటెక్టర్లు, వాటర్ స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసినా అవి సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా అనే విషయాలు ఎప్పకటిప్పుడు పరిశీలిస్తుండగా.. హైరేంజ్ భవనాలు నిర్మించే వారు ఆయా భవనాల నిర్మాణాలను బట్టి కనీసం నాలుగు ఫ్లోర్లకు ఒక రెస్క్యూ ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలి, ప్రత్యేకంగా ఫైర్ లిఫ్ట్ ఏర్పాటు చేయాలి. అది ప్రమాద సమయంలో ఫైర్ సిబ్బంది ఉపయోగించేలా ఏర్పాట్లు చేస్తూ,దానికి ప్రత్యేకంగా పవర్ సైప్లె ఉండేలా చూసుకోవాలి. 'అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా రిస్క్యూ చేయాలి' అనే విషయంపై నిర్మాణ సమయంలో ఖచ్చితమైన ఫ్లాన్ ఉండాలి. కార్యాలయాలు, దవాఖానాల్లో అగ్నిపమాదాల సమయంలో వెంటనే స్పందించేలా ప్రత్యేక ఫైర్ సేఫ్టీ సిబ్బందిని నియమించుకోవాలి. అగ్నిమాపక శాఖనుంచి ఫైర్ ఫైటర్లు వచ్చే వరకు ప్రాథమికంగా ఎలాంటి నష్టం జరగకుండా రిస్క్యూ చేసేందుకు ఈ సిబ్బంది ఉపయోగపడుతుంది. బహుళ అంతస్తుల్లో ఏర్పాటు చేసిన అగ్నిమాపక నియంత్రణ వ్యవస్థను ఎప్పటికప్పుడు అగ్నిమాపక శాఖ తనిఖీలు చేస్తూ ఆయా అసోసియేషన్లను అప్రమత్తంగా ఉంచాల్సిన అవసరముంటుంది.

**అనుమతులివ్వడం వరకే పరిమితం..:** హైదరాబాద్‌లో నివాసాలకు ఐదంతస్తులకు పైగా(జీం5) నిర్మించే అపార్ట్‌మెంట్లకు, వాణిజ్య భవనాలకైతే నాలుగంతస్తులకుపై (జీం4)లకు అగ్నిమాపక శాఖ నుంచిఅనుమతి పొందాల్సి ఉంటుంది. ఇందులో 15 మీటర్ల కంటే తక్కువ ఎత్తున్న భవనాలకు జీహెచ్ఎంసీ (హైడ్రా) నుంచి అనుమతి పొందాల్సి ఉండగా, అంతకంటే ఎత్తులో నిర్మించే భవనాలకు అగ్నిపమాక శాఖ ప్రధాన కార్యాలయం నుంచి ఎన్‌వోసీ తీసుకోవా ల్సి ఉంటుంది. భవన నిర్మాణం పూర్తయిన తరువాత జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ నుంచి అక్యూపెన్సీ సర్టిఫికెట్ తీసుకోవాల ంటే తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌వోసీ కావాలి.

నిర్మాణ దారుడు అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ కోసం దరఖాస్తు చేసుకుంటే, సబ్బంది వచ్చి భవనాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేశారో లేదో? పరిశీలించిన తరువాతే దానికి ఎన్‌వోసీ జారీ చేస్తారు. కానీ ఈ ఎన్‌వోసీలు ఇవ్వడానికి కూడా అగ్నిమాపక శాఖకు నిర్మాణదారులు ఎంతోకొంత ఇచ్చుకోవాల్సిందేననే ఆరోపణలుఉన్నాయి. చేయి తడపనిదే ఏ పని కాదనే విమర్శలు ఉన్నాయి. అగ్నిమాపక శాఖ వద్ద సరిపడా సిబ్బంది కూడా లేకపోవడంతో కొన్ని సందర్భాల్లో పైపైన తనిఖీలు నిర్వహించి,చేతులు తడుపగానే ఎన్‌వోసీలు జారీ అవుతాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం అగ్నిమాపక శాఖలో ఉండే ఖాళీలను భర్తీ చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి.

# ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ

## ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం

ముంబై, : ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదు. దీంతో కార్పోరేట్లు మరింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2-3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు,

ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు. 2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాల్సి ఉంది. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.

# సిటీలో మరో స్కైవాక్...



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**హైదరాబాద్ నగరంలో పాదచారుల భద్రత, రవాణా సౌలభ్యం కోసం మరిన్ని స్కైవాక్‌లను నిర్మించడానికి హెచ్ఎండీఏప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటికే ఉప్పల్‌లో స్కైవాక్ అందుబా టులోకి రాగా.. మెహిదీపట్నం స్కైవాక్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఇదే స్ఫూర్తితో కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లోనూ కొత్త ప్రాజెక్టులకు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టబోతోంది. హైదరాబాద్ నగరంలో తొలిసారిగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండేఉప్పల్ రింగ్‌రోడ్ వద్ద అత్యాధునిక స్కైవాక్‌ను ని ర్మించారు. 660 మీటర్ల పొడవుతో, రూ.25 కోట్లకు పైగా వ్యయం తో నిర్మించిన ఈ స్కైవాక్ పాదచారులకు రోడ్డు దాటడానికి మాత్రమే కాకుండా, సాయంత్రం వేళల్లో ప్రజల సందర్శనా కేంద్రంగా కూడా మారింది. ఉప్పల్ స్కైవాక్ సక్సెస్ కావటంతో.. హెచ్ఎండీఏ మెహిదీప ట్నంలో 380 మీటర్ల పొడవైన స్కైవాక్‌ను రూ.34.86 కోట్ల వ్య యంతో నిర్మిస్తోంది. డిఫెన్స్ భూముల సమస్యల కారణంగా ఈ ప్రాజెక్ట్ కొంత ఆలస్యమైనప్పటికీ.. దాని నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. మెహిదీపట్నంలో రోజూ లక్షలాది మంది ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులు రద్దీగా ఉంటారు. ఈ స్కైవాక్ అందు బాటులోకి వస్తే పాదచారుల ఇబ్బందులు తొలగి, వారికి సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుం ది.నగరంలో అత్యంత రద్దీగా ఉండే కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్ వద్ద పాదచారుల ఇబ్బందులను గమనించిన హెచ్ఎండీఏ.. ఇక్కడ కూడా స్కైవాక్‌ను నిర్మించాలని నిర్ణయించింది. ఈ కొత్త స్కైవాక్ జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ నుంచి లులు మాల్ వరకు సుమారు 600మీటర్ల పొడవుతో నిర్మించను న్నారు. ఈప్రాజెక్ట్‌ను పీపీపీ పద్ధతిలో చేపట్టాలా లేక నేరుగా హెచ్ఎ ండీఏ ద్వారానే నిర్మించాలా అనే విషయాలపై అధికారులు ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ను సిద్ధం చేసి, నిర్మాణ పనులను ప్రారంభించనున్నా రు.హైదరాబాద్‌లో ఉన్న మరో కీలకమైన రవాణా కేంద్రం సికి ంద్రాబాద్ రైల్వే స్టేషన్. ఇక్కడ కూడా భారీ స్కైవాక్‌ను నిర్మించేందుకు హెచ్ఎండీఏ సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే హైదరాబాద్‌లో పాదచారుల భద్రత గణనీయంగా మెరుగుపడు తుంది. ఈస్కైవాక్‌లు కేవలం రోడ్డు దాటడానికి మాత్రమే కాకుండా, నగర జీవనంలో అంతర్భాగంగా నిలిచిపోతాయి.

# సిద్ధిపేటకు బై పాస్...




**మెదక్,తెలంగాణ దిశ :**మెదక్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యఅనేది రోజురోజుకూ పెరిగిపో తోంది. రెండు జాతీయ రహదారులు పట్టణం గుండా వెళ్తుండటం.. బైపాస్ రోడ్డు లేకపోవడంతో స్థానిక ప్రజలతో పాటు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీని కారణంగా ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా.. ప్రమాదాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జిల్లా వాసులకు శుభవార్త చెప్పింది. బైపాస్ రహదారి నిర్మాణం కోసం సమగ్ర నివేదిక సిద్ధం చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. దీంతో త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.మెదక్ పట్టణం గుండా రెండు జాతీయ రహదారులు (నేషనల్ హైవేలు) దూసుకుపోతున్నప్పటికీ.. ఇప్పటికీ బైపాస్ లేకపోవడం స్థానికులకు, వాహనదారులకు పెద్ద సవాల్‌గా మారింది. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఒకే దారిని వాడుతుండటంతో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగింది. దీనితో పాటు ప్రమాదాలు పెరిగి, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది.బైపాస్ రహదారి అవసరాన్ని గుర్తించి... ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. ఇది అమల్లోకి వస్తే.. నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, వాహనదారుల ప్రయాణం సులభమ వుతుంది. మెదక్ పట్టణానికి బైపాస్ అవసరం కొత్త విషయం కాదు. 15 ఏళ్ల క్రితమే ప్రతిపాదనలు పంపినప్పటికీ.. ఇ ప్పటివరకు ఆచరణలోకి రాలేదు. 2014లో సర్వే చేసినా.. పనులు ముందుకు జరగలేదు.ప్రస్తుతం గండిమైసమ్మ నుంచి మెదక్ వరకు 765డి నేషనల్ హైవే పూర్తయింది. మెదక్ మీదుగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి వరకు పనులు జరుగుతున్నాయి. అయితే సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల శివారు నుంచి కొల్చారం వరకు అటవీప్రాంతం కారణంగా విస్తరణ ఆగిపోయింది. ఈ నేపథ్యంలోనే బైపాస్ నిర్మాణం అవసరమని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ డీపీఆర్ ద్వారా తేల్చనుంది.

# నెగెటివ్ ఎనర్జీని వదిలించుకోవాలి!

**తిరుమల,తెలంగాణ దిశ :** మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు. రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలాఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనంరోగగ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూ య, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్ననిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?...మనం ప్రతి రోజూ...నెగెటివ్ ఎనర్జీ లతో కొద్ది కొద్దిగా మరణిస్తు న్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.



# సముద్రంపై ప్రేమతో



సముద్రమంటే ఇష్టపడని పిల్లలుండరు. మరి సముద్ర రక్షణపై అవగాహన ఉన్న పిల్లలు ఎంతమంది? అని ప్రశ్న వేసుకుంటే సమాధానం దొరకదు. ఈ పరిస్థితిలో మార్పు తేవాలని ఓ చిన్నారి ప్రయత్నిస్తోంది. హైద్రాబాద్‌కి చెందిన 16 ఏళ్ల ఆశ్రిత సముద్ర రక్షణపై తనలాంటి పిల్లలకి అవగాహన కల్పించేందుకు ఏకంగా రెండు స్వచ్ఛంద సంస్థలని నిర్వహిస్తోంది. 9 ఏళ్లకే డైవింగ్‌లో శిక్షణ తీసుకున్న ఆశ్రిత సముద్రంపై ఎనలేని ప్రేమని పెంచుకుంది. అయితే కలుషితమవుతున్న సముద్రాన్ని చూసి తన మనసు ఎంతో బాధపడింది. ఎంతో ఇష్టపడిన సముద్రాన్ని సంరక్షించాలంటే తనలాంటి పిల్లలని ఓ బృహత్తర కార్యక్రమంలో భాగం చేయాలని నిశ్చయించుకుంది. తన ఆలోచనకి, తల్లిదండ్రులు, టీచర్లు మద్దతు ఇచ్చారు. అలా ఆశ్రిత తన ప్రయాణం ప్రారంభించింది..

అండమాన్ హేవ్‌లాక్ ఐలాండ్‌లో డైవింగ్ చేసినప్పుడు ఆశ్రితకి 9 ఏళ్లు. ఆ తరువాత తన డైవింగ్ జర్నీ ఆపలేదు. సముద్రం లోతుల్లోకి వెళుతున్న కొద్దీ ఎంతో సంభ్రమాశ్చర్యాలకి లోనైన ఆశ్రిత అక్కడ పేరుకుపోతున్న చెత్తా చెదారాన్ని చూసింది. ఆ కాలుష్యాన్ని కట్టడి చేయాలని 'స్టెమ్' ప్రోగ్రామ్‌లో భాగంగా 'స్టెమిక్', 'భువియం' సంస్థలని నెలకొల్పింది. అప్పుడు తన వయసు 13 ఏళ్లు. అప్పటి నుండి ఇప్పటివరకు హైద్రాబాద్ శివారు ప్రాంతాల్లోని ప్రభుత్వ స్కూళ్లల్లో సముద్ర రక్షణకై వర్క్‌షాపులు నిర్వహిస్తోంది. కథలు, కళాకృతుల ద్వారా పిల్లల్లో అవగాహన కల్పిస్తోంది. వాతావరణ మార్పులు, ప్రకృతి పరిరక్షణపై కూడా వర్క్‌షాపు పనిచేస్తోంది. తన ప్రయాణం గురించి ఆశ్రిత ఏమంటుందంటే..'సైన్స్, పర్యావరణంపై పిల్లల్లో ఎప్పుడూ ఆసక్తి కలిగించాలి. డైవింగ్, పరిశోధన, విద్యలోనాకు అర్థమైన విషయాలని నాలాంటి పిల్లలకి చెప్పడం ద్వారా వారు కూడా ఈ జ్ఞానాన్ని పొందుతారు. ఆ అవగాహన మా భవిష్యత్తుకి ఎంతో ఉపయోగం' అంటున్న ఆశ్రిత ఇప్పటి వరకు 200కి పైగా వర్క్‌షాపులు నిర్వహించింది. 'పాఠశాల విద్యలో పర్యావరణ పాఠ్యాంశాలు తప్పకుండా ఉండాల'ని గట్టిగా చెప్పే ఆశ్రిత ప్రముఖ సామాజిక విద్యావేత్త మలాలా యూసఫ్‌జైని స్ఫూర్తిగా తీసుకుంది. 'భారతీయ అభ్యసన విధానంలో పర్యావరణ పాఠాలు ఉండేలాసంస్కరణలు చేయాల'ని అంటోంది. డైవింగ్‌లోశిక్షణ తీసుకున్నఆశ్రిత,అక్రమ లోతైన సముద్ర మైనింగ్‌ని గుర్తించడానికి, సముద్ర పర్యావరణ వ్యవస్థలని పర్యవేక్షించడానికి నీటి అడుగున అమర్చే నమూనా డ్రోన్ నిర్మాణాన్ని రూపొందించింది. భవిష్యత్తులో థర్మోన్యూక్లియర్ ఇంజనీర్, శాస్త్రవేత్త కావాలన్న ఆశయంతో ఉన్న ఆశ్రిత తనఈడు పిల్లలకి ఇలా చెబుతోంది. 'కలలు కనండి.. వాటిని నిజం చేసుకోవడానికి శాయశక్తులా కృషి చేయండి'.

# హైదరాబాద్ సిటీపై కోకాపేట ఎఫెక్ట్..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్‌లో ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్ సమీపానికి వెళ్లిఓ 1000 ఎస్ఎఫ్టీ అపార్టుమెంట్ కొనుక్కోవాలంటే కనీసం కోటి రూపాయలు అవుతోంది. ఇక స్కై స్క్రాపర్లలో అయితే కనీసం రెండు కోట్లు అవుతోంది. ఓ మధ్యతరగతి జీవి కోటి పెట్టి ఇల్లు కొ నగలరా?. రూ. 50 లక్షలు అయితేనే జీవితాంతం ఈఎంఐ కట్టు కుంటూ ఓ ఇల్లు కొనగలరు?. అలాంటి పరిస్థితుల్లో భూముల రేట్లను వేలం పెట్టి మరీ రికార్డుల మీద రికార్డులు సృష్టించే దిశగా అమ్ముతూంటే.. ఇక మధ్యతరగతికి అందుబాటులో ఇళ్లు ఉంటాయా?ప్రభుత్వం కోకాపేట్‌లో భూములు వేలం వేస్తోంది. ఒక్క ఎకరానికి 150 కోట్లు దాటిపోతోంది. ఈ ధరలు చూస్తుంటే సామాన్యులకు ఇల్లు కొనడం కలలా మారిపోయింది. ఈ వేలాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బాగా లాభం చేస్తున్నాయి. బడా రియల్ ఎస్టేట్ సంస్థలు భూములు కొని లగ్జరీ ఫ్లాట్లు కడుతున్నాయి. కోకాపేటలో ఒక్కో ఫ్లాట్ 4 నుంచి 10 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఫ్లాట్లు కొనేవాళ్లు కేవలం బాగా సంపాదించే వాళ్లే. కోకాపేట్ ధరలు పెరిగితే దాని పక్కనే ఉన్న మణికొండ, నర్సింగి, గచ్చిబౌలి ధరలు కూడా పెరుగుతాయి. ఆ తెల్లాపూర్, ఆ తర్వాత కొల్లూరు వరకూ ఇప్పుడు మధ్యతరగతి వాళ్లు హైదరాబాద్‌లో ఇల్లు కొనాలంటే కనీసం1.5 నుంచి 2 కోట్లు కావాలి. ప్రభుత్వానికి వేలం ద్వారా వేల కోట్లు వస్తున్నాయి. ఆడబ్బుతో రోడ్లు, మెట్రో విస్తరణ, ఇతర అభివృద్ధి పనులుచేస్తామని అంటోంది. కానీ పథకాల అమలు కోసమే అని అందరికీ తెలుసు. ఇప్పుడు హైదరాబాద్‌లో రెండే రకాల ఇళ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి ? చాలా ఖరీదైన లగ్జరీ ఫ్లాట్లు, లేదా నగరం బయట చాలా దూరంలో ఉండే చిన్న ఫ్లాట్లు. మధ్యలో మధ్యతరగతి వాళ్లకు తగిన ఇళ్లు దాదాపు లేవు. గతంలో బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ మాత్రమే ఖరీదుగా ఉండేవి. ఇప్పుడు కోకాపేట్, గచ్చిబౌలి కూడా అలాంటి స్థాయికి వచ్చేశాయి. ఇక హైదరాబాద్ నగరం మొత్తం మధ్యతరగతి వారికి ఇల్లు లేదు అన్నట్టు మారిపోతోంది.

ప్రభుత్వం ఇలాగే వేలాలు పెడుతూ పోతే రేపు మధ్యతరగతి వాళ్లు నగరం బయటకు వెళ్లిపోవాల్సి వస్తుంది. లేదా ఇల్లు కొనే కలనే వదులుకోవాల్సి వస్తుంది. డబ్బు ఉన్నవాళ్లకు హైదరాబాద్ స్వర్గం అయిపోతోంది. డబ్బు లేని వాళ్లకు ఇక్కడ స్థలం లేకుండా పోతోంది.ప్రభుత్వం ఆదాయం మాత్రమే చూసుకుంటోంది. వేలం వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక పరిస్థితుల మార్పును ఊహించడంలేదు. కొంత మంది బిల్డర్లు భారీగాఖర్చు పెట్టి భూములు కొనుగోలు చేయడం వల్ల ఆ ప్రభావం హైదరాబాద్ మొత్తం పడుతుంది. రియల్ ఎస్టేట్ భూమ్ ఉందని చెప్పిఅన్ని చోట్లా ధరలు పెంచుతారు. గతకొంత కాలంగా ఇదే జరుగుతోంది. చిన్న బిల్డర్లు.. ఏ సౌకర్యాలు లేని అపార్టుమెంట్ల లోనే ఇప్పుడు డబుల్ బెడ్ రూం 70 లక్షలకు అమ్ముతున్నారంటే..



ఇక సామాన్యుడు ఎలా సొంత ఇంటి కలను నిజం చేసుకోగలడు. హైదరాబాద్‌లో ఒక్క ఐటీ వర్గం...అదికూడా ఉన్న వైట్ కాలర్ జాబ్స్ చేసే వారికి మాత్రమే ప్రస్తుతం ఇళ్ల కొనుగోలుకు అందుబాటులోఉన్నాయి. వారి డిమాండ్ పరిమితం. త్వరలోఈబూమ్ బద్దలయ్యే అవకాశం ఉంది.మరో వైపు మధ్యత రగతికి అందుబాటు ధరల ఇళ్లను నిర్మించడానికి సిద్ధమే కానీ.. భూమి తక్కువ ధరకు ప్రభుత్వం ఇస్తే చాలని అంటున్నారు. వందల కోట్లుపెట్టి భూమికొని..తక్కువ ధరలకుఎలా అమ్ముతామని ప్రశ్నిస్తు న్నారు. ప్రభుత్వం ఆదాయం కోసమే వేలంవెర్రిగా భూములను వేలం వేస్తే..ఆప్రభావం మ ధ్యతరగతిపై ఎక్కువగాపడుతోంది. దీనికి పరిష్కా రాన్ని ప్రభుత్వం కూడా ఆలోచించాల్సిందే.

## బీసీలను కాంగ్రెస్ మోసం చేసింది : రోహిత్ రెడ్డి

తాండూరు: బీసీలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి స్థానిక సంస్థల గ్రామ పంచాయతీలను ఉద్దేశించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గతంలో లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. గ్రామాలలో టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఏకగ్రీవ సర్పంచులను బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అభ్యర్థులను గుర్తించలేకపోతున్నారని అన్నారు. భయభ్రాంతులకు గురిచేస్తే ఎమ్మెల్యేను తిరుమలాపూర్ కి వెళ్లక తప్పదు అని అన్నారు. బీసీలను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ట్రూ కాలర్ శివ అనే వ్యక్తి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాములు అనే టీఆర్ఎస్ నాయకుని తన కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేసి వారిపై దాడి చేశారని అన్నారు. కొడంగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా నమోదు చేశారని తెలిపారు.

# విస్తరిస్తున్న స్క్రబ్ టైఫస్..

**ఎలా గుర్తించాలి, చికిత్స ఏమిటి, ఏం జాగ్రత్తలు పాటించాలి?**

కరోనా సమయంలో ప్రజలు ఎంత విలవిలలాడిపోయారో అందరికీ తెలిసిందే. చాలా మంది ప్రాణాలను కోల్పోయారు. ఈ క్రమంలో అప్పటి నుంచి కొత్తగా ఏదైనా వ్యాధి వ్యాప్తి చెందుతుందంటే ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురై బెంబేలెత్తిపోతున్నారు. కొత్త వ్యాధులపై చాలా మందిలోనూ తీవ్రమైన భయాందోళనలు నెలకొంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రస్తుతం స్క్రబ్ టైఫస్(%హాఎతీబఎ ఎజూష్త్రబం%) అనే మరో వ్యాధి వ్యాప్తి చెందుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వ్యాధి గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని, సరైన సమయంలో అప్రమత్తంగా ఉండి చికిత్స తీసుకుంటే సరిపోతుందని, దీని వల్ల భయభ్రాంతులకు గురి కావల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే అసలు ఈ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది, దీని లక్షణాలు ఎలా ఉంటాయి, ఎలాంటి చికిత్స అందిస్తారు, ఏమేం జాగ్రత్తలను పాటించాలి.. అన్న సమస్త విషయాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.

బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వచ్చే వ్యాధి..: స్క్రబ్ టైఫస్ అనేది ఓ తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ వ్యాధి. పలు రకాలు పురుగులు కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. %హాతీఱవత్‌ఱుఙ ంబంబస్త్రుఎబంష్త్రఱ% అనే బ్యాక్టీరియా ఈ వ్యాధిని కలగజేస్తుంది. ఆసియా, ఆస్ట్రేలియా, పసిఫిక్ దీవులు తదితర ప్రాంతాల్లో నివసించే వారికి ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది. అయితే ఈ వ్యాధి కొత్తగా వచ్చిందేమీ కాదు, ఎప్పటి నుంచో ఉన్నదే. కానీ ప్రస్తుతం పలు చోట్ల ప్రజలకు ఇది వ్యాప్తి చెందుతోంది. కొన్ని చోట్ల కొందరు బాధితులు మరణించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. కనుకనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వ్యాధి కరోనాలాగా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందదు. కేవలం పురుగులు కుట్టడం వల్లనే వస్తుంది. ఇక ఈ వ్యాధి వచ్చిన వారిలో పలు లక్షణాలు కనిపిస్తాయి.

లక్షణాలు..: స్క్రబ్ టైఫస్ వచ్చిన వారికి మొదటి వారం రోజుల వరకు దాదాపుగా ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ వారం రోజుల తరువాత నుంచి శరీరంలో పలు లక్షణాలను గమనించవచ్చు. ముఖ్యంగా తీవ్రమైన జ్వరం వస్తుంది. వణుకు కూడా ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు ఉంటాయి. పురుగులు కుట్టిన చోట చర్మంపై పెద్ద ఎత్తున దద్దుర్లు వస్తాయి. ఆ ప్రాంతం అంతా నలుపు లేదా ఎరుపు రంగులోకి మారి దురద పెడుతుంది. చర్మంపై ఇతర భాగాల్లోనూ కొందరికి దద్దుర్లు వచ్చి దురద పెడుతుంటాయి. తీవ్రమైన దగ్గు ఉంటుంది. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలి. సాధారణంగా యాంటీ బయోటిక్స్, జ్వరం, ఇన్‌ఫెక్షన్ వంటి సమస్యలకు చెందిన మందులను డాక్టర్లు ఇస్తారు. అందువల్ల ఈ వ్యాధి వచ్చిన వారు దాదాపుగా హాస్పిటల్‌లో చేరకుండానే చికిత్స తీసుకోవచ్చు. కానీ కొందరికి హాస్పిటల్‌లో చికిత్స ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతుంది.

పాటించాల్సిన జాగ్రత్తలు..: స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకం కాదు అని, సాధారణ యాంటీ బయోటిక్స్, జ్వరం మందులను ఇస్తే



తగ్గిపోతుందని, అందువల్ల దీని గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. అయితే లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇక ఈ వ్యాధి సోకిన వారు ద్రవాహారం అధికంగా తీసుకోవాలి. కొబ్బరినీళ్లు, వెజిటబుల్ సూప్, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలను తీసుకోవాలి. అలాగే తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. తెల్ల అన్నం, మజ్జిగ అన్నం, కిచిడీ, ఓట్ మీల్, ఉడకబెట్టిన ఆలుగడ్డలు, పెరుగు, పెసలు, అరటి పండ్లు, బొప్పాయి, క్యారెట్లు, గుమ్మడికాయలు వంటి ఆహారాలను తీసుకుంటే శరీరానికి పోషకాలు లభించి వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. ఇక ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే మీ ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మురుగు నీరు లేకుండా, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఇళ్లలో పురుగులు లేకుండా చూసుకోవాలి. ఇంట్లో ఫ్లోర్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి. ఈ విధమైన జాగ్రత్తలను పాటిస్తే ఈ వ్యాధి బారిన పడకుండా ఉంటారు.

## గంజాయి డాన్ కామాక్షమ్మకు చెక్

**ఆమె ఐదు ఇళ్లను నేలమట్టం చేసిన జనం**

**నెల్లూరు,తెలంగాణ దిశ :** నెల్లూరులో సీపీఎం నేత హత్య కేసులో ప్రధాన నిం దితురాలు, గంజాయి మాఫియా లేడి డాన్ కామాక్షమ్మకు చెందిన ఐదు ఇళ్లను స్థానికులు నేలమట్టం చేశారు. నేరస్తులను పెంచి పోషించడంతోపాటు గంజాయి మాఫియా నడుపుతూ.. కామాక్షమ్మ తమను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా స్థానికులు మండిపడ్డారు. తమ పిల్లలకు గంజాయి అలవాటు చేసి.. వారి జీవితాలతో చెలగాటం ఆడిందని వారు వాపోయారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఆమె అనుచరులు తీవ్రంగా దాడి చేయడమే కాకుండా హత్యాయత్నాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచలయ్య హత్య కేసులో కామాక్షమ్మతోపాటు ఇతర నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.స్థానిక ఆర్డీటీ కాలనీలో కూల్చివేసిన ఇళ్లలో కామాక్షమ్మ తన తల్లి సోదరులతో నివాసం ఉంటుంది. ఈ కాలనీలోని నివాసాలను కేంద్రంగా చేసుకుని ఆమె పలు అరాచకాలకు పాల్పడిందని స్థానికులు వివరించారు. సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితులంతా కామాక్షమ్మ తోపాటు ఆమె అనుచరులేనని స్థానికులు వివరిస్తున్నారు. కొన్ని ఏళ్లుగా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులు ఇక్కడే ఉంటూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకా కుండా వీరంతా.. యువతకు గంజాయి అలవాటు చేసి తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరించారని పేర్కొన్నారు. నేపథ్యంలో కామాక్షమ్మ, ఆమె మరిదితోపాటు పలువురు అనుచరులపై వివిధ నేరాల కింద పోలీసులు కేసులు నమోదు చేశారని స్థానికులు వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఆమె చేస్తున్న అరాచకాలు భరిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు.దాంతో స్థానికులతోపాటు సీపీఎం నేతల ఆగ్రహం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. దాంతో కామాక్షమ్మతోపాటు అమె బంధువులు, అనుచరుల నివాసాలను స్థానికులు కూలగొట్టారు

## మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్



**మంథని,తెలంగాణ దిశ:**మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2022-23,2023-24 విద్యాసంవత్సరాలకు కమిషనర్ కళాశాల విద్యా వారి ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లి ప్రిన్సిపల్ డా.కె లక్ష్మీనరసయ్య, ఎస్ఆర్ఆర్‌వైస్ ప్రిన్సిపల్ టి. రాజయ్య లు కళాశాల లోని వివిధ విభాగాలను సందర్శించి అకాడమిక్ విషయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అడ్మిషన్లు, పరిశోధనలు సర్టిఫికెట్ కోర్సులు, ఎంఓయులు పెంచుకోవాలని,ఎన్సి సివిభాగం రావడానికి ప్రయత్నించాలని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజ , అకాడమీ కోఆర్డినేటర్ పరిషయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కృష్ణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఅధికారి డాక్టర్‌లక్ష్మీనారాయణ అసిస్టెంట్ ప్రొఫెస ర్ సతీష్ ,అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, మానస, ఫర్జానా , శేఖర్, దుర్గం కృష్ణ ,శ్రీధర్ మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద యువ జంటకు స్టిల్ పాత్రలు,ఇంటి సామగ్రీ బహుకణ

**-తమ ఉదారతను చాటిన చేయూత మంత్రపురి స్వచ్ఛంద సంస్థ సభ్యులు**



**మంథని,తెలంగాణ దిశ :**మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1989-90 10వ తరగతి బ్యాచ్ సభ్యులు నిర్వహిస్తున్న చేయూతమంత్రపురి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువ జంటకు అన్ని రకాల స్టిల్, అల్యూమిని యం పాత్రలు, ఇతర ఇంటి సామగ్రీని బహుకరించి తమ ఉదారతను చాటారు. నిరుపేద కుటుంబానికి తమకు తోచినంతలో సహాయం చేయడం తృప్తినిచ్చిందని సంస్థ సభ్యులు పేర్కొన్నారు. మా సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో మంత్రపురి స్వచ్ఛంద సంస్థ సభ్యులు దాసరి కోటయ్య, నన్నేగారి రాము, కొమురోజు మధూకర్, పెండెం నరేందర్, తోట సత్యం,మంతెన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ‘యానిమల్’ సినిమా ఆఫర్ వచ్చి ఉంటే నో చెప్పేదాన్ని: రసిక దుగల్



బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగాబాలీవుడ్‌లో భారీవిజయం సాధించిన ‘యానిమల్’ వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను ‘నో’ చెప్పేదానినని తెలిపింది. ‘మీర్జాపూర్’,‘ఢిల్లీ క్రైమ్’ వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అదినా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు ‘యానిమల్’ వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా ‘నో’ చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## బంధం ఉన్నంత వరకే కొనసాగుతుంది

## రాజ్‌నిడుమోరు మాజీ భార్య శ్యామాలి



తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరిస్తారని దర్శకుడు రాజ్ నిడిమోరు, నటి సమంత వివాహబంధంపై రాజ్ మాజీ భార్యశ్యామాలి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నోరోజులుగా వస్తోన్న రూమర్స్‌కు చెక్ పెడుతూ దర్శకుడు రాజ్ నిడిమోరు, నటిసమంత వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఈజంటకు నెటిజన్లు, సెలబ్రిటీ లు శుభాకాంక్షలు తెలుపుతోన్న వేళ..రాజ్ మాజీ భార్య శ్యామాలి పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతో ంది.ఎప్పుడూ తన ఆలోచనలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఆమె తాజాగా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు.’ఈ అనంత విశ్వంలోమనం ఒక మూల ఉన్నాం’ అనిఅర్థం వచ్చేలా ఒక ఇమేజ్ షేర్ చేశారు. రాజ్– సమంతల వివాహం జరిగిన రోజు కూడా శ్యామాలి పెట్టిన పోస్ట్ చర్చనీయాం శంగా మారింది. తెగించిన వ్యక్తులు దానికి తగినట్లుగానే వ్యవహరి స్తారని ఆమె రాసుకొచ్చారు. అలాగే, మనతో రుణం ఉన్నంత వరకే బంధాలు అన్నీ ఉంటాయి. రుణం తీరిన తర్వాత బంధం శాశ్వతంగా దూరమవుతుందని శ్యామాలి ఐదు రోజుల క్రితం తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు.


## నవీన్ పోలిశెట్టి.. అనగనగా ఒకరాజు



నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం ’అనగనగా ఒకరాజు’ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీసంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీ-మ్ షేర్ చేసింది. నటీ-నటులిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్లు-గా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీన్ని ’సంక్రాంతి ప్రోమో’ పేరుతో టీ-మ్ షేర్ చేసింది. తన దైన కామెడీ -టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం ’అనగనగా ఒక రాజు’తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్థం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్‌తో ప్రారంభమైన ఈ టీ-జర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. టీజర్‌లో నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి పోటా పోటీగా నవ్వులు పంచారు. వినోదాల వేడుకకు వేదికగా ఈ టీజర్ నిలిచింది. ఇప్పటికే విడుదైన పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు-కున్నాయి. తాజా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నవీన్ యొక్క అద్భుతమైన కామెడీ -టైమింగ్ ప్రతి ఫ్రేమ్ లో ప్రకా శించింది.

## వెంకీ సినిమా కోసం త్రివిక్రమ్ కొత్త టీమ్

’సంక్రాంతికి వస్తున్నాం’ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ అక్టోబర్‌లో రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఒక విషయం వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తన టీమ్ మొత్తాన్ని మార్చినట్లు- తెలుస్తుంది. కొత్తవారిని ఈ సినిమా కోసం తీసుకున్నట్లు- ఫిల్మ్‌నగర్‌లో టాక్ నడుస్తుంది. అయితే ఇది ఎంత వరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించా





రు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

# సినిమా..

## టార్గెట్ సమంతనేనా..?






హీరోయిన్‌గా అంత సక్సెస్‌లు సాధించకపోయినా, సోషల్ మీడియాలో తన వ్యాఖ్యలతో తరచూ వివాదాలకు కారణమవుతున్న పూనమ్ కౌర్ మరోసారి ట్విట్టర్‌లో చేసిన వ్యాఖ్యలతో హాట్‌టాపిక్‌గా మారింది. ఆమె తాజా ట్వీట్ ప్రస్తుతం నెటిజన్ల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. పూనమ్‌కౌర్ తన ట్వీట్‌లో..నువ్వు ఇల్లు కట్టుకోవడానికి వేరేవాళ్ల కొంప కూలుస్తావా బాధాకరం. మళ్లీ ఆమె బాగా శక్తివంతమైంది, బాగాచదువుకున్నది, అత్యంత ప్రాధాన్యత గలమనిషిగాకీర్తిస్తూ పెయిడ్ క్యాంపెయిన్లు డబ్బులు ఉంటే బలహీనమైన, ఆశపడే మగాళ్లు చాలా మందివస్తారు అంటూ పూనమ్ కౌర్ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌లో ఎవరిపేరూ ప్రస్తావించకపోయినా, ఆమె మాటల నేపథ్యం, టైమింగ్‌ను బట్టి ఇది సమంత రూత్ ప్రభును ఉద్దేశించినదేనని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. సమంత రూత్ ప్రభు దర్శకుడు రాజ్ నిడిమోరును డిసెంబర్ 1న వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. రాజ్ నిడిమోరుకు ఇదివరకే పెళ్లి జరిగి, పిల్లలు కూడా ఉన్నారు. సమంతతోరిలేషన్‌షిప్ మొదలైన తర్వాత తన మొదటి భార్య శ్యామలా దేవికి విడాకులు ఇచ్చినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో, పూనమ్ చేసిన ట్వీట్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పూనమ్ ట్వీట్ సమంతని ఉద్దేశించే చేసిందని నెటిజన్లలో పెద్ద చర్చ జరుగుతోంది. నాగచైతన్యతో విడాకుల తర్వాత సమంత మళ్లీ పెళ్లి చేసుకున్నా, ఆమె కోసం మరొక కుటుంబం చెల్లా చెదురైందని, ఇప్పుడు శ్యామలా దేవి పరిస్థితి ఏంటి? అంటూ పలువురు సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. పూనమ్ కౌర్ మరోసారి చేసిన సంచలన ట్వీట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారగా, దీనిపై సమంత లేదా ఆమె టీమ్ స్పందిస్తారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## సెలబ్రిటీలు మరణిస్తే ఇంత దిగజారుడా

## ఇదేం జర్నలిజం అంటూ వాపోయిన జాన్వీ



సెలబ్రిటీలు మరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తోన్న తీరుపై నటి జాన్వీకపూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లి శ్రీదేవి మరణించినప్పుడు అందరూ తనను టార్గెట్ చేశారని బాధ పడ్డారు. కొందరు తన మాటలను మీమ్స్‌గా కూడా ఉపయోగించుకున్నారని అవి చూసినప్పుడు కలిగిన బాధ మాటల్లో వర్ణించలేనని అన్నారు. తాజాగా లెజెండరీ నటుడు ధర్మేంద్ర మృతి చెందినప్పుడు కూడా మీడియా అత్యుత్సాహం చూపించిందని అది నిజమైన జర్నలిజం కాదని జాన్వీ అసహనం వ్యక్తంచేశారు. తన తల్లి మరణించినప్పుడు టీవీ చూడడానికి కూడా భయం వేసిందని జాన్వీ అన్నారు.

అమ్మ మరణంపై ఎన్నో అవాస్తవాలు రాశారు. ఒక కూతురుగా ఎంతో గందరగోళానికి గురయ్యాను. ఎప్పటికీ కోలుకోలేనేనని భయపడ్డా. ఆతర్వాత అన్నీ అర్థం చేసుకొని నా పనిపై దృష్టిపెట్టాను అని జాన్వీ చెప్పారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి కొన్ని నెలల ముందే మా అమ్మ ఈ లోకాన్ని విడిచిపెట్టింది. నా తొలి చిత్రం ప్రచారంలో నేను మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. నన్ను టాగంట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను.

ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో నేను ఏది చెప్పినా అది అందరికీ తప్పుగానే అనిపించేది. తల్లి మరణంపై కుమార్తె బాధ పడితే దాన్ని కూడా అపహాస్యం చేస్తారని ఎవరైనా ఊహించగలరా. ధర్మేంద్ర విషయంలో కొందరు మరింత దిగజారి ప్రవర్తించారు. సెలబ్రిటీల విషయంలో ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు.. వ్యూస్, లైక్స్ కోసం ఇష్టం వచ్చింది రాస్తున్నారు. ఇలాంటి ధోరణిని ప్రోత్సహించకూడదని జాన్వీ అన్నారు.

## అడల్ట్ కామెడీతో సైక్ సిద్దార్థ

టాలీవుడ్‌యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా ’సైక్ సిద్దార్థ’. మీలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

నిర్మాతశ్యామ్ సుందర్ రెడ్డితోపాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వా మిగాఉన్నారు. ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215